జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :146 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 11 మంగళవారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగస్వాములు కావాలి




- గత ప్రభుత్వ అక్రమాల్లో విచారణకు సహకరించాలి
- ఒక్కరైతు కూడా ఆత్మహత్య చేసుకోకూడదన్నదే లక్ష్యం
- హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాల
- అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి
- చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా రుణాలు అందించాలి
- బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి

ఎంఎస్ఎంఈ లకు తగినప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నామని అన్నారు. అది సాకారం కావాలంటూ చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలి అని సిఎం అన్నారు.దర్యాప్తు సంస్థలకు సహకరించండిగత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని...వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని..దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకం అని సిఎం అన్నారు

## అర్చకులు రంగరాజన్‌పై దాడి ఎంతో కలిచివేసింది



**అమరావతి:** చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు.

## కల్తీ నెయ్యిపై దూకుడు పెంచిన సీట్‌బృందం

మరో కొందరి అరెస్టుకు రంగం సిద్ధం



**అమరావతి:** తిరుమల లడ్డు తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో సిట్ బృందం దూకుడు పెంచింది. మరికొందరు కీలక వ్యక్తుల ప్రమేయంపై సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ ఆరా తీస్తోంది. గత రాత్రి అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను తమ కస్టడీకి ఇవ్వాలని తిరుపతి కోర్ట్‌లో సిట్ టీం పిటిషన్లు దాఖలు చేసింది. బోలె బాబా డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డెయిరీ సీఈఓ అపూర్వ విజయకాంత్ చావ్లా, ఏఆర్ డెయిరీ ఎండీరాజు రాజశేఖరన్‌లను సిట్ అరెస్ట్ చేసింది. ఈ నలుగురిని 10 రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ కోరింది. తదనంతర దర్యాప్తులో ఎటువంటి ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి అనే అంశంపై సీట్ బృందం సమావేశమైంది. దర్యాప్తులో కీలక ఆధారాలు లభించడంతో త్వరలో మరిన్ని అరెస్ట్‌లు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీబీఐ బాస్ అనుమతి తీసుకున్న వెంటనే రేపో మాపో మరికొంతమంది కీలక వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ ఇప్పించడం వెనుక ఉన్న వ్యక్తులు సమాచారాన్ని సిట్ బృందం తెలుసుకుంది. టీటీడీ గత పాలకవర్గంలోని కీలక వ్యక్తులు ఒకరిద్దరు ఏఆర్ డెయిరీ పేరు సిఫార్సు చేశారని సీట్‌కు కీలక సమాచారం అందింది.




## ఎన్నికలకు ముందు కూతలు

అధికారంలోకి రాగానే కోతలు

అన్నివర్గాలను మోసం చేసిన రేవంత్ : హరీష్ రావు




## బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టించిన కాంగ్రెస్

బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

అప్పటివరకు మా పోరాటం ఆగదు: కవిత




## సంక్షేమ పథకాల అమల్లో అధికారులకు సూచనలు

ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాల్లో గ్రౌండింగ్ సమావేశాలు

## పాతబస్తీలో అగ్ని ప్రమాదాలు

సుమారుగా 30 షాపులు దగ్ధం..

20 ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలు ఆర్పించిన సిబ్బంది



**హైదరాబాద్:** అగ్ని ప్రమాదాలతో నగరవాసులను కంటిమీద కునుకు లేకుండాపోతోంది. ఎప్పుడు ఎటువైపు నుంచి అగ్నిప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. తాజాగా పాతబస్తీ చార్మినార్ సమీపంలో దివాన్‌దేవిడిలో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగో అంతస్తులో ఉన్న బట్టల షాప్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వరుసగా ఉన్న పలు షాపులకు మంటలు వ్యాపించి ఆస్తి నష్టం వాటిల్లిందని వ్యాపారులు తెలిపారు. సుమారు 30కి పైగా బట్టల షాపులకు మంటలు అంటుకున్నాయి... 20 ఫైర్ ఇంజన్లు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. రంజాన్ పండుగా దగ్గర పడుతుండడంతో బట్టల షాపు యజమానులు కొత్త స్టాకును తెచ్చిపెట్టారు... అగ్ని ప్రమాదంలో భారీగా నష్టం జరగడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఆస్తి నష్టం భారీగానే జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదము జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పరీక్షలే సర్వస్వం కాదు.. మనం రోబోలం కూడా కాదు

- పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి
- బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి
- తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు
- పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ:** తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు.

## కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

ఘనంగా స్వాగతించిన సిఎం యోగి, గవర్నర్ ఆనందిబెన్

త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన ద్రౌపది





## ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ప్రతిపక్ష హెుదా ఎందుకు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేతులు కలిపిన బీఆర్ఎస్, బీజేపీ

టీపీసీసీ మహేష్‌కుమార్ గౌడ్




# తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

అధికారంలోకి వచ్చాక రైతులు సహా అందరికీ మోసం

రైతులు భూములు గుంజుకోవడమే రేవంత్‌కు తెలుసు

బిఆర్ఎస్ రైతు నిరసన సభలో కెటిఆర్ విమర్శలు



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# స్వర్ణాంధ్ర విజన్-2047 లో భాగస్వాములు కావాలి



అమరావతి: స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ఎస్ఎల్‌బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల వ్యవహారంలో దర్యాప్తు సంస్థలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయి. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది. హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలని అన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదు. అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసింది. గత ప్రభుత్వ అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి. పీఎం సూర్యఘర్ కింద ఏడాదిలో 20లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం' అన్నారు. ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, అందుకు బ్యాంకులు సహకరించాలన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణల్లో దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి పిఎం సూర్యఘర్ పథకం కింద ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యంఎస్ఎల్ బిసి సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని...వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమని సీఎం అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కవ వృద్ధి సాధించే అవకాశం ఉందని...దీనికి బ్యాంకుల నుంచి తగిన మద్దతు కావాలని సిఎం కోరారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని...దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోందని అన్నారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికర్చల్ సాగు వస్తుందని...దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు హార్టికల్చర్ రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు బ్యాంకులు సాయపడాలన్నారు. అన్ని అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలని సీఎం అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలు ఉంటే మంచి ఆదాయం వస్తుందని....డైరీ రంగాన్ని పోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసేపరిస్థితి వస్తోందని....దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రొడక్ట్ ఫర్ ఫెక్షన్ పైనా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని.....పంటలు, ఉత్పత్తులకు విలువ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు.ప్రకృతి సేద్యం గేం ఛేంజర్బ్యాంకులు అంటే రుణాలు మాత్రమే కాదు....సాగులో కొత్త విధానాలను ప్రోత్సహించేలా పనిచేయాలని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విపరీతంగా పురుగుమందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకృతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదురాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాన్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం

చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. ఎంఎస్ఎంఈ లకు తగినప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నామని అన్నారు. అది సాకారం కావాలంటూ చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలి అని సిఎం అన్నారు.దర్యాప్తు సంస్థలకు సహకరించండిగత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని...వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని..దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకం అని సిఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయా శాఖల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేస్తోందని...ఈ విచారణకు బ్యాంకు నుంచి కొంత సమాచారం కూడా అవసరం అవుతుందన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలో బ్యాంకులు దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇచ్చి సహకరించాలని సిఎం సూచించారు. ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సౌర విద్యుత్‌కేంద్ర పథకాలను అందిపుచ్చుకుని ప్రజలకు మేలు చేయాలనే సంకల్పానికి బ్యాంకులు మద్దతుగా ఉండాలని సిఎం అన్నారు. పిఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందిచాలని లక్ష్యం విధించుకున్నామన్నారు. '2 కిలో వాట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తాం. ఈ కార్యక్రమం అమలు ద్వారా అనూహ్య ఫలితాలు వస్తాయి. ప్రజలకు ఉపయోగపడే ఈ పథకం అమల్లో బ్యాంకులు కూడా భాగస్వామ్యం అవ్వాలి. ఈ పథకం ద్వారా ఉచితంగా తమ అవసరాలకు విద్యుత్ పొందడమే కాకుండా...తమ ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే విద్యుత్‌తో ప్రజలు ఆదాయం పొందే అవకాశం ఉంది' అని సిఎం అన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు రానున్నాయని...వాటికి బ్యాంకులు రుణాలు ఇచ్చి సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ సీఈఓ మనిమేఖలై, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు. ???వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.... ఏపీ అభివృద్ధిలో వ్యవసాయ, అనుబంధ రంగాలు గ్రోత్ ఇంజన్‌లుగా ఉన్నాయి. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 20 శాతం వృద్ధి సాధించాలని సీయం నిర్దేశిరచారు. గత ఏడాదితో పోలిస్తే కౌలు రైతులకు రుణాలు అందించడంలో పరిస్థితి మెరుగ్గా ఉంది. డ్రోన్ల వినియోగానికి బ్యాంకులు రైతులకు సహకారాన్ని అందించాలి. కౌలు రైతులకు సంబంధించి కొంతభూమిలో యజమానికి రుణం ఇచ్చినందున మిగతా భూమికి కౌలు రైతులకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని బ్యాంకులు నిరాకరిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి. కౌలు రైతులకు కూడా రుణాలు ఇవ్వాలని కోరుతున్నా.' అని అన్నారు. ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర ఎంతో కీలకమైంది. పేద ప్రజల సంక్షేమానికి మరింత తోడ్పాటును అందించాలి. రాష్ట్ర పునర్నిర్మాణానికి బ్యాంకులు సహకరించాలని కోరుతున్నా. రైతులకు డ్రోన్లు అందించే కార్యక్రమానికి సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ప్రజలకు ఫైనాన్షియల్ లిటరసీపై పూర్తి అవగాహన కల్పించేందుకు బ్యాంకులు కృషి చేయాలి. హెల్, వెల్త్, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో భాగస్వాములు కావాలి' అని బ్యాంకర్లను కోరారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఒక కుటుంబం ఒక ఆంటప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకులు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ఎంఎస్ఎంఇ రంగంలో రుణాల కల్పనకు నూతన విధానాన్ని బ్యాంకులు అనుసరించాలి. ఔత్సాహికులకు తగిన తోడ్పాటును అందించాలని కోరుతున్నా. స్వయం సహాక బృందాలకు పీఎంఈజీపీ కింద తగిన రుణాలు అందించాలి' అని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ.... వ్యవసాయ రుణాల మంజూరులో ప్రగతి మెరుగ్గా ఉందని, ఎంఎస్ఎంఇ, స్వయం సహాయక రంగాలకు మరింత పెద్దఎత్తున రుణాలు అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో బ్యాంకులు మరింత సహకారాన్ని అందించాలని, ముఖ్యంగా పియం సూర్యఘర్ పథకానికి తగిన తోడ్పాటునిందించాలని కోరారు. రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వీటి ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు.యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఈఓ, ఎండి ఎ.మణిమేఖలై స్వాగతోపన్యాసం చేస్తూ.... ఏపీలో వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ఐటి, పారిశ్రామిక రంగాల్లో తగిన అభివృద్ధి కనబడుతోందని, ఇటీవల ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో 2024-25 బ్యాంకుల వార్షిక రుణ పణాళిక అమలుకు సంబంధించి గత డిశంబరు నెలాఖరు నాటికి రూ.5.40 లక్షల కోట్ల రుణాలందించాలని లక్ష్యం కాగా రూ.5.34 లక్షల కోట్ల రుణాలిచ్చి 99 శాతం లక్ష్యాన్ని సాధించినట్టు తెలిపారు. వ్యవసాయ రంగంలో రూ2.64 లక్షల కోట్ల రుణాలు లక్ష్యం కాగా రూ.2.37 లక్షల కోట్లు, ప్రాధాన్య రంగంలో రూ.3.37 లక్షల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.3.26 లక్షల కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఇ రంగంలో రూ.87 వేల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.79, 905 కోట్లు, ప్రాధాన్యేతర రంగంలో రూ.1.65 లక్షల కోట్లు రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.2.08వేల కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. జాతీయ ఎస్సి కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్‌బాబు మాట్లాడుతూ... బలహీన వర్గాలకు రుణాలు అందించేందుకు మరింత తోడ్పాటును అందించాలని, ముఖ్యంగా ఎంఎస్ఎంఇ, విద్యా రుణాల్లో తోడ్పాటును మెరుగుపర్చాలని కోరారు. ముద్రా, స్టాండ్ అఫ్ ఇండియా వంటి వాటిలో లక్ష్యాలకు అనుగుణంగా రుణాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్బీఐ ఆర్డీఓ బషీర్ మాట్లాడుతూ... డిజిటల్ పేమెంట్స్, సైబర్ సెక్యూరిటీపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఈసమావేశంలో నాబార్డు సిజియం ఎంఆర్ గోపాల్, బ్యాకుల రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్లు,వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా ఎల్డీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ప్రతిపక్ష హెుదా ఎందుకు

హైదరాబాద్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు చేతులు కలిపాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫాం హౌస్‌కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా ఎందుకని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్‌లో కేసీఆర్ సేద తీరుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని అన్నారు. సోమవారం గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ -4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్-బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి మద్దతిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు అయ్యారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఆక్షేపించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా వస్తోందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్ - కవిత - హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని విమర్శలు చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు. మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

ప్రయాగరాజ్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఢిల్లీ నుంచి బయల్దేరిన ముర్ము.. 10 గంటలకు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి మహాకుంభమేళా ప్రాంతానికి చేరుకున్నారు. త్రివేణీ సంగమ ప్రాంతంలో పడవలో విహరించారు. ఈ సందర్భంగా సంగమం వద్ద వలస పక్షులకు ఆహారం అందించారు. అనంతరం గంగా, యమునా, సర్వసతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మకు ప్రార్థనలు చేశారు. రాష్ట్రపతి ప్రయాగ్‌రాజ్‌లో ఎనిమిది గంటలకు పైగా ఉండనున్నారు. బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. అదేవిధంగా కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను పరిశీలిస్తారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్‌రాజ్ నుంచి న్యూఢిల్లీకి బయల్దేరుతారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. జనవరి 13న పుష్య పౌర్ణమి సందర్భంగా మహాకుంభ్ మేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం వరకు ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగుతుంది. ఇప్పటివరకూ 42 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్రస్నానాలు ఆచరించారు. కాగా, ఈ నెల 5న ప్రధాని మోదీ కూడా కుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించారు. గంగానదికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. 90 నిమిషాల పాటు ఆయన మహాకుంభమేళాలో గడిపారు.

## తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

నారాయణపేట: తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కొడంగల్‌లో భారాస రైతు నిరసన దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు. రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశించారు. కానీ, రేవంత్ ప్రజల కోసం పనిచేయడం లేదు. భూములు గుంజుకోవాలనేదే ఆలోచనని అన్నారు.. రైతు బంధు డబ్బులు ఎవరికైనా వచ్చాయా?' అని ప్రశ్నించారు. నారాయణ పేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమిషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప

ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, 'రేషం లేని వ్యక్తి కాబట్టి, ఆయన తుడిచేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. రాష్టాన్ని 'దుర్యోధనుడు'గా అభివర్ణిస్తూ, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో ఎనుముల అన్నదమ్ములు, అల్లుడు, అదానీ కోసం మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు. లగచర్ల పచ్చని పంట భూములపై పలువురు చేసిన వ్యాఖ్యలపై 40 మంది రైతులను జైలుకు పంపడం వంటి అంశాలను ప్రస్తావించారు. కొడంగల్ రేవంత్ అయ్య, తాత జాగీరు కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## ఎన్నికలకు ముందు కూతలు అధికారంలోకి రాగానే కోతలు

**హైదరాబాద్:** తెలంగాణలో ఏ వర్గాన్ని కదిలించినా కళ్లల్లో కన్నీళ్లే కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు బోనస్ అన్న మాట బోగస్ అని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన ఆర్ఎంపీ, పీఎంపీల ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూతలు.. ఎన్నికలయ్యాక కోతలని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కోతల సర్కార్ అని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రైతులకు రూ. 432 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. 48 గంటల్లో క్లియర్ చేస్తామని ఉత్తమ్ చెప్పారని, ఉత్తమ్ కుమార్ మాటలు.. ఉత్తర కుమార ప్రగల్భాలేనని మండిపడ్డారు. సన్న వడ్లకు బోనస్ విషయంలో రైతుల్ని దగా చేశారని తెలియజేశారు. పంటలకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వడం లేదని బాధను వ్యక్తం చేశారు. రైతుల్ని ఈ ప్రభుత్వం మోసం చేస్తోందని, కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలని ప్రజలు చూస్తున్నారని హరీష్ రావు స్పష్టం చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. ప్రజలు హామీలు నమ్మడం లేదని బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన్రు.. రాహుల్ గాంధీని తీసుకు వచ్చి హామిలిప్పించారన్నారు. సోనియా గాంధీతో లెటర్లు రాయించారని.. ఇప్పుడు హామీలన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. 11సార్లు ఢిల్లీ పోయినా రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ దొరకని పరిస్థితి నెలకొందన్నారు. పోతున్నడు వస్తున్నడు కానీ.. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ రేవంత్‌కు లేదన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ స్పందించి ఆర్ఎంపీ, పీఎంపీలకు సహా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాడులు లేవు, కేసులు లేవని హరీశ్‌రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఏ రాత్రి ఎవరు వస్తరో.. ఎట్ల అరెస్టులు చేస్తరో తెలయని పరిస్థితి ఉందన్నారు. ఆర్ఎంపీలను పోలీసులను పెట్టి వేధిస్తున్నారని.. ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పారని.. కేసులు పెట్టి బతుకు దెరువు లేకుండా చేస్తున్నారన్నారు. ఆర్ఎంపీలను రోడ్ల మీదకు తెచ్చారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య మంత్రి తక్షణం స్పందించి ఆర్ఎంపీలపై కేసులు పెట్టకుండా చూడాలని, ఎన్నికల హామీలో చెప్పినట్లు ట్రైనింగ్ ఇప్పించాలని, సర్టిఫికెట్లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో శిక్షణ ఇప్పించే ప్రయత్నం చేస్తే.. కొందరు స్టేలు తెచ్చారన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు కూడా ట్రైనింగ్ స్టార్ట్ చేసే ప్రయత్నం చేస్తే, స్టేలు తెచ్చారన్నారు. స్టేలు తెచ్చినా మేం మీ బతుకు దెరువు ఎక్కడా ఆపలేదన్నారు. ఆర్ఎంపీలు, ఎంపీలపై కేసులు పెట్టలేదని.. పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక అందరి బతుకులు రోడ్డున పడ్డాయని హరీశ్‌రావు ఆరోపించారు. గీత కార్మికుల పొట్ట కొడుతున్నరు. అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్లు, చివరకు బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. మొదటి హామీ మహాలక్ష్మి, చివరి హామీ పించన్లు దిక్కు లేదని.. రైతు రుణమాఫీ మీద ఏ ఊర్లకైనా పోదాం చర్చిద్దామన్నారు. ఇవ్వాల్సింది రూ.45వేల కోట్లు అని.. ఇస్తానన్నది 31 అని.. ఇచ్చినా అని చెబుతున్నది 21.. ఇచ్చింది రూ.15-రూ.16వేల కోట్లు మాత్రమేనన్నారు. రుణమాఫీ ఓ మోసమని.. రూ.15-16వేల కోట్లు ఎట్ల ఇచ్చిందంటే.. వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టి రూ.8వేల కోట్లు, రుణమాఫీకి ఇచ్చిందని మండిపడ్డారు. రెండు నెలల పించన్ 2వేల కోట్లు ఎగ్గొట్టి, రుణమాపీకి ఇచ్చిందని.. కేసీఆర్ ఇచ్చే బతుకమ్మ, రంజాన్, క్రిస్టమస్ చీరెలు వెయ్యి కోట్లు ఎగ్గొట్టి, రుణమాఫీకి మలిపిండన్నారు. కేసీఆర్ ఇచ్చే న్యూట్రీషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు బంద్ పెట్టిండని.. అందులో రెండు వేల కోట్లు.. పిల్లల ఫీజు రియింబర్స్ మెంట్ కూడా ఎగ్గొట్టిండు. రూ.2500 కోట్లు రుణమాఫీల కలిపిండని విమర్శించారు.

## బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టించిన కాంగ్రెస్

**జగిత్యాల:** ఐఫోన్‌కు చైనా ఫోన్‌కు ఎంత తేడా ఉందో.. కేసీఆర్, రేవంత్‌కు అంతే తేడా ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది.. కానీ సరిగ్గా పనిచేయదన్నారు. మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదని అంటూ ప్రశ్నించారు. జగిత్యాలలో కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తూతూమంత్రంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో సమావేశం పెట్టారని.. స్వయంగా ముఖ్యమంత్రి ఎందుకు సమావేశమవ్వడం లేదు ? ప్రశ్నించారు. బీసీ ఉద్యమం చేస్తున్న నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బీసీలను అవమానించడమేనన్నారు. బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలని.. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదరన్నారు. మరో తెలంగాణ పోరాటం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలని.. తప్పుడు జనాభా లెక్కలు చెప్పడంతో బీసీ సమాజం అట్టుడుకుతోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బీసీ కుల సంఘాలతో చర్చలు జరపాలని.. 52 శాతం బీసీలు ఉన్నారని 2014లోనే కేసీఆర్ లెక్క తేల్చారని..కానీ లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోందన్నారు. బీసీల సంఖ్యను తక్కువ చూపించడం శోచనీయమన్నారు. ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్ గాంధీ పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించారని.. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదు ? అంటూ నిలదీశారు. 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని.. ఎండిపోయిన పొలాలను చూపిస్తూ రైతులు బాధపడుతున్నారన్నారు. ఎండిన పంటపొలాల ను చూస్తుంటే కన్నీళ్లు వచ్చే పరిస్థితి కేసీఆర్‌పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని.. రైతులను నీళ్లించే తెలివి లేదంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆడపిల్లలు స్కూటీలు ఇస్తామన్నారని.. మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి కాలం గుణపాఠం చెబుతుందన్నారు. రేవంత్ రెడ్డి తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని.. తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. అర్హులకు వెంటనే ఇండ్లు ఇవ్వాల్సిందేనన్నారు. రేషన్ కార్డులను ఎందుకు జారీ చేయడం లేదు ? మండిపడ్డారు. రుణ మాఫీ ఎక్కడా కూడా సంపూర్ణంగా కాలేదని.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారన్నారు. అయినా కూడా మనోధైర్యంతో కార్యకర్తలు చెక్కుచెదరలేదని.. ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందన్నారు.

# సంక్షేమ పథకాల అమల్లో అధికారులకు సూచనలు

### ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాల్లో గ్రౌండింగ్ సమావేశాలు



**హైదరాబాద్:**తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారుల కు కీలక సూచనలు చేస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలు దిశగా కసరత్తు కొనసాగు తోంది. అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో తాజాగా అధికారులకు కీలక సూచనలు అందాయి. ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లబ్దిదారుల జాబితాను సిద్ధం చేశారు. ఇక, ఈ గ్రామాల్లో ఇళ్ల గ్రౌండింగ్ కోసం ఏర్పాటు ప్రారంభించారు. ముందుగా ఆ గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రీ గ్రౌండింగ్ తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారలు కోసం ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాల నిర్వహణ దిశగా కసరత్తు చేస్తోంది. ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం లో అనుసరిం చనాల్సిన విధానాలు.. నిర్మాణ సామాగ్రి.. ఎలా నిర్మాణం చేపట్టాలనే వాటితో పాటుగా వారి సందే హాలకు పరిష్కారం చూపేలా ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే లబ్ది దారులకు పథకం అమలుకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేసింది. అందులో భాగంగా ఇందిరమ్మ యాప్ సర్వే సమయంలో సొంత స్థలం చూపిన ప్రాంతంలో లబ్ధిదారుడే ముగ్గు పోసుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారుడు మరోచోట ఇల్లు కట్టుకుంటానంటే ఆ ఇంటిని అధికారులు రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. 47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ లబ్దిదారుల కోసం తమ స్థలంలో లబ్దిదారుడు ముగ్గు పోసుకొని సిద్దమైన తరువాత సమాచారం ఇస్తే గ్రామ కార్యదర్శి అక్కడకు వచ్చి వారిని ఫొటోలు తీసుకొని ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తారు. నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ చేసి ఇస్తారు. అదే విధంగా ప్రతీ లబ్దిదారుడు కనీసం 400 చదరపు అడుగులు కంటే తక్కువ కాకుండా ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. పునా ది పూర్తయిన తర్వాతే మొదటి విడతలో రూ.లక్షను లబ్ధిదారుడి ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. ప్రతి ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుకను అందించాలని

నిర్ణయించగా, దీనికి సంబంధించి కూపన్లను తహసీల్దార్ లేదా

ఆర్డీవో ద్వారా అందించాలని స్పష్టం చేసారు. నియోజకవర్గాల వారీగా ప్రభుత్వం మొదటి విడతలో 71,482 ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించింది. కాగా, ఇందులో 21 నియోజకవర్గాల్లో 1000కి పైగా ఇళ్లను ఇవ్వనుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,528 ఇళ్లు , మంథని 1,952, బోథ్ 1,538, పరకాల 1,501 ఇళ్ల పంపిణీకి నిర్ణయించారు. ఆ తరువాత వరుసగా హుస్నాబాద్, సిర్పూర్, దుబ్బాక, పరిగి, బెల్లంపల్లి, జహీరాబాద్ వంటి నియోజకవర్గాల ల్లో ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించారు. మిగిలిన నియోజకవర్గాల్లో వెయ్యి వరకు ఇళ్లను ఇచ్చేందుకు ఎంపిక చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై కసరత్తు కొనసాగుతున్న వేళ పథకాల అమలు విషయంలో కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి.

జాతీయ దినపత్రిక Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్

సంపాదకీయం

# మోడీకి కలిసి వస్తున్న విఫల ప్రతిపక్షం !

బాధ్యతలేని ప్రతిపక్షాల కారణంగా మోడీ ప్రభుత్వానికి చెక్ పెట్టే అవకాశం లేకుండా పోతోంది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తన బాధ్యతను సరిగా నిర్వహించలేక పోతోంది. దేశం ఏమైపోతున్నా పట్టించుకోవడం లేదు. బడ్జెట్ సమావేశాల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా సమస్యలపై చర్చిస్తారని ఆశిస్తున్న దేశ ప్రజల అడియాశలు కాక తప్పడం లేదు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించారు. రాష్ట్రపతిపై తల్లీకుమారులు సోనియా, రాహుల్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారి అహంకారానికి ఇది పరాకాష్ట అని చెప్పాలి. ఇకపోతే
అనవసర సమస్యలపై మాట్లాడుతున్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు, దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చకు సిద్దంగా ఉండడం లేదు. ఒకప్పుడు బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలను చూస్తే అధికార పక్షం వణికి పోయేది. ఏ సమస్యను ఎక్కడ లేవదీస్తారో అన్న భయం ఉండేది. ప్రతిపాదనల్లో కోతలు విధించేవారు. సవరణలకు పట్టుబట్టేవారు. అదనపు కేటాయింపులు జరిగేలా చూసేవారు. కమ్యూనిస్టుల ప్రధానంగా ఈ పాత్ర పోషించేవారు. కానీ కమ్యూనిస్టులు లేకపోవడం, ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారానికి బాగా అలవాటై పోవడం వల్ల ప్రతిపక్ష బాధ్యతలను సరిగా నిర్వహించడం లేదు. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం వెండి ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు
సామాన్యుడికి అందనంతగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో సమావేశాల్లో ఒక్కో సమస్యపై చర్చించినా సమయం సరిపోదు. కానీ కాంగ్రెస్, ఇతర విపక్ష సభ్యులు అనవసర సమస్యలను నెత్తికి ఎత్తుకుని సభా సమయాన్ని వృధా చేసుకుంటున్నాయి. అభివృద్ధి పేరుతో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదర గొడుతూ కాలక్షేపం చేస్తోంది. పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావిగానే గుర్తించాలి. కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశానని ప్రధాని మోడీ పదేపదే చెబుతున్నారు. అయితే పెరుగుతున్న ధరలతో సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే.. ఎండమావిని చూపి నీళ్లు తాగమనే మాటలు చెబుతున్నారన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని పదేపదే చెబుతున్నారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ సడలింపులపై ఒక్కరూ మాట్లాడడం లేదు. తానో గొప్ప విజనరీ అని చెబుతున్న చంద్రబాబు కూడా దీనిపై ఎక్కడా చర్చించడం లేదు. ఎన్‌డిఎ భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేవలం పొగడ్తలకే పరిమితమయ్యారు. ఏ అంశాన్ని కదిలించడం లేదు, కదిలిస్తే తన రాష్ట్రానికి ఎక్కడ నిధులు రావో అన్న భయం ఆయనలో ఉంది. నితీశ్ కుమార్ తదితరులు కూడా ప్రేక్షకులుగా మారారు. ప్రధాన ప్రతిపక్షమే నాయకత్వ లోపంతో ఉంది. రాహుల్‌కు దేశంపైనా, సమస్యలపైనా
అవగాహన లేకుండా పోవడం కూడా ఇందుకు కారణమని చెప్పుకోవాలి. నిజానికి జిఎస్టీపై తక్షణం ఈ సమావేశల్లో చర్చించాలి. దానివల్ల కలుగుతున్న దుష్పరిణామాలను చర్చించాలి. పన్నుల వల్ల ప్రజలు ఎంతగా దెబ్బతింటున్నారో చర్చించాలి. కాంగ్రెస్, ఇతర విపక్షాలు ఈ ఒక్క అంశంపై ఎన్నిరోజులైనా చర్చించేందుకు నిలబడగలగాలి. కానీ ఆ పని చేయడం లేదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్లకు చేరడం చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలపై పన్నుల కొరడా అని గుర్తించడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితు ల్లో ఉన్నారు. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండ లేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణ లు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. ఆదాయపు పన్ను సడలింపులు, ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపులు కేవలం పైపూతలు మాత్రమే. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, జిఎస్టీ వంటి అంశాలపై పార్లమెంటులో చర్చించాలి. ఇందుకు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ కసరత్తు చేయాలి. ప్రభుత్వాన్ని నిలదీయగలగాలి. ప్రజల్లో ఇమేజ్ పొందాలంటే ఇదే సమయం. బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయగలిగేంతగా బలం ప్రతిపక్షానికి ఉంది. దీనిని ఉపయోగించుకునే సామర్థ్యం రాహుల్‌కు ఉందా లేదా అన్నది చూడాలి. ప్రతిపక్షనేతగా ఎదగాలంటే ప్రజల సమస్యలపై చర్చించాలి. ఏదో ఒక పనికిరాని సమస్యను ముందుకు వేసుకుని ధర్నాలు, ప్లకార్డు ప్రదర్శనలు చేసినంత మాత్రాన ప్రజలు పట్టించుకోరు. ప్రధాన సమస్యలపై చర్చించేలా కాంగ్రెస్‌లో కూడా సరైన నేతలు కాని, సలహాలు కానీ ఇచ్చేవారు కరువయ్యారు. అందుకే మోడీని ఎదిరించేలా ప్రతిపక్ష బాధ్యతలను రాహుల్ నిర్వహించడం లేదు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై కేసీఆర్ దృష్టి:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది సీఎం రేవంత్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణ పైన ఫోకస్ చేసారు. అటు ఎన్నికల సంఘం ఈ ఎన్నికల పై కసరత్తు చేస్తోంది. ఇటు ఇదే సమయంలో కేసీఆర్ అలర్ట్ అయ్యారు. రాజకీయంగా తిరిగి యాక్టివ్ కావాలని నిర్ణయం తీసుకున్నారు. భారీ బహిరంగ సభల ద్వారా తిరిగి ప్రజా క్షేత్రంలోకి వచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా రెండు సభలకు నిర్ణయించారు. రేవంత్ ప్రభుత్వం లక్ష్యంగా కేసీఆర్ సమరానికి సిద్ధం అవుతున్నారు.
తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత కేసీఆర్ కేవలం పార్లమెంట్ ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల్లోకి వచ్చారు. విపక్ష నేత అసెంబ్లీ సమావేశానికి ఒక్క సారి మాత్రమే హాజరయ్యారు. పార్టీ నేతలతో అప్పుడప్పుడూ భేటీ అవుతున్నారు. కేసీఆర్ ఫాం హౌస్ కే పరిమితం కావటం పైన సీఎం రేవంత్ మంత్రులు పలు సందర్భాల్లో విమర్శలు చేసారు. అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు చేయాలని సూచించారు. ఇక, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల దిశగా చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయింది. ఈ సమయంలో కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు.
బీసీ రైతాంగం అంశాలపై:
తాను మౌనంగా ఉంటూనే గంభీరంగా పరిస్థితులు గమనిస్తున్నానని తాజాగా పార్టీ నేతల భేటీలో కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజల్లో ప్రభుత్వం పైన వ్యతిరేక పెరుగుతోందని వ్యాఖ్యానించారు. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా కుల గణన గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోంది. అటు రైతు రుణమాఫీ అమలు తో పాటుగా రైతు భరోసా అమలు చేస్తున్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తోంది. బీసీ గణన పైన ఢిల్లీ నేతలను ఆహ్వానించి భారీ సభకు ప్లాన్ చేసింది. ఈ సమయంలో కేసీఆర్ సైతం బీసీ- రైతు అంశాల పైన రెండు భారీ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందు కోసం వేదికలను ఖరారు చేసారు. ఈ సభల ద్వారా తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని కేసీఆర్ డిసైడ్ అయ్యారు. ఈ మేరకు కేటీఆర్ పార్టీ నేతలకు స్పష్టత ఇచ్చారు. కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో ప్రజలు చాలా కోపంగా ఉన్నారు. కాంగ్రెస్ నేతలు కనిపిస్తే కొట్టేంత కోపం మీద ఉన్నారని తనదైన శైలిలో విమర్శలు చేశారు. తాను కొడితే మామూలుగా ఉండదు అంటూ కార్యకర్తలను ఉత్తేజ పరిచే ప్రయత్నమూ చేశారు. ఆ నేపథ్యంలోనే పార్టీకి పట్టు కొమ్మలాంటి ఉత్తర తెలంగాణలో జరుగతున్న టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను క్యాష్ చేసుకునే అవకాశాన్ని మాత్రం వదిలేస్తున్నారట.
రెండు సభ వేదికలుగా:
కామారెడ్డి వేదికగా బీసీ గర్జన, గజ్వేల్ వేదికగా రైతు గర్జన నిర్వహించాలని నిర్ణయించారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రత్యేకించి 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలని పార్టీ నేతలు నిర్ణయించారు. రైతు రుణమాఫీ రైతు భరోసా అమలు పైనే ప్రధానంగా ఈ సభ ద్వారా కేసీఆర్ ప్రశ్నించనున్నారు. అదే విధంగా కామారెడ్డిలో కాంగ్రెస్ గతంలో నిర్వహించిన సభ ప్రదేశంలోనే తాము భారీ సభ ఏర్పాటు చేసి బీసీలకు ఇచ్చిన హామీలు కులగణనలో చోటు చేసుకున్న లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. అటు బీజేపీ సైతం ఇదే అంశం పైన ప్రజల్లోకి వెళ్లేలా కొత్త కార్యాచరణ సిద్ధం చేస్తోంది. దీంతో తెలంగాణలో మళ్లీ రాజకీయంగా కీలక పరిణామాలు మూడు పార్టీల సమరం హోరా హోరీగా కొనసాగే అవకాశం కనిపిస్తోంది.

# రేవంత్ ను బలహీనపర్చేలా హైకమాండ్ తీరు!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కాంగ్రెస్ పార్టీని ఎవరో ఓడించాల్సిన పని లేదు ఆ పార్టీని ఆ పార్టీ పెద్దలే ఓడించుకుంటారని చాలా మంది సెటైరికల్ గా చెబుతూ ఉంటారు. ప్రభుత్వంలో ఉన్న రాష్ట్రాల్లో వ్యవహరిస్తున్న తీరు చూస్తే అది నిజమే అనిపిస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణల్లో మాత్రమే అధికారంలో ఉంది. గెలవాల్సిన హర్యానాలో గెలుపు ముందు బోర్లా పడ్డారు. మహారాష్ట్రలోనూ అంతే ఇక ఢిల్లీలో అయితే అడ్రస్ లేరు. బీహార్ లో కూడా గడ్డు పరిస్థితి ఎదుర్కోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అయినా తమ మార్క్ చూపించి ప్రజల్ని మెప్పించాలని అనుకోవాలి కానీ హైకమండ్ మాత్రం. సొంత పార్టీ నేతల్ని బలహీనం చేసే టాస్కులు అమలు వస్తోంది.
తెలంగాణలో అసలు కాంగ్రెస్ పార్టీకి స్కోప్ లేదు. ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకూ మునుగోడు ఉపఎన్నికల వరకూ కాంగ్రెస్ భవిష్యత్ పై ఎవరికీ నమ్మకం లేదు. కానీ ఆ తర్వాత బీజేపీ చేసిన మార్పులు.. రేవంత్ రెడ్డి నాయకత్వం పై ప్రజల నమ్మకం కలిసి కాంగ్రెస్ కు హైప్ వచ్చింది. రేవంత్ రెడ్డి శ్రమ పడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చారు. ఆయనకు తగిన గౌరవం ఇవ్వాల్సి ఉంది. ముఖ్యమంత్రి పదవి ఇచ్చారు కానీ.. కనీసం మంత్రుల్ని ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఇవ్వలేదు. ఆరు మంత్రి పదవుల్ని ఖాళీగా పెట్టి భర్తీ చేయడానికి తంటాలు పడుతున్నారు. కులాల సమీకరణాలు జిల్లాల ప్రాతినిధ్యం చూసుకుని రేవంత్ ఇచ్చిన జాబితాను పక్కన పెట్టేశారు. దీంతో మీరు సిఫారసు చేసిన వారికే పదవులు ఇస్తానని ఆయన మీడియా ముందు చెప్పుకోవాల్సి వచ్చింది.
హైకమాండ్ రేవంత్ రెడ్డి తో అనుసరిస్తున్న తీరు వల్ల ఆయనకు రాహుల్ కు మధ్య గ్యాప్ పెరిగి పోయిందన్న ప్రచారం జరుగుతోంది. దీని వల్ల ఎవరికి నష్టం జరుగుతుంది? పార్టీలోనే ఉంటూ. ఇతర పార్టీలతో కుమ్మక్కయి రాజకీయాలు చేసి..తాము కాంగ్రెస్ సీనియర్లం అని సర్టిఫికెట్లు స్వయంగా ఇచ్చుకుని పెత్తనం చేయాలనుకునేవారిని బలపరిచి రేవంత్ రెడ్డిని బలహీనపరిచేలా చేస్తే ఎవరికి లాభం.? రేవంత్ రెడ్డి పార్టీ కోసం కష్టపడుతున్న తీరుపై ఎలాంటితో ఆయనకు హైకమాండ్ ముద్ర వేయాల్సిన అవసరం లేదు కానీ ముందరి కాళ్లకు బంధం వేసి బోర్లా పడేలా చేస్తే మాత్రం వ్యక్తిగతంగా రేవంత్ రెడ్డి నష్టపోయేది ఏమీ ఉండదని కాంగ్రెస్ పార్టీనే ఎక్కువగా నష్టపోతుందన్న అంచనాలు సహజంగానే వస్తున్నాయి.

# నేషనల్ హైవే రోడ్ పనులను వేగంగా పూర్తి చెయ్యాలని

జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి నేషనల్ హైవే అధికారులు మరియు కాంట్రాక్టర్ ని ఆదేశించారు.

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్




సోమవారం సమికృత జిల్లా కార్యాలయల సముదాయంలోని కాన్ఫరెన్ హాల్ లో నేషనల్ హైవే ఇంజనీర్ మరియు కాంట్రాక్టర్, రెవెన్యూ మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. మెదక్ ఎల్కతుర్తి నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా సిద్దిపేట నుండి జిల్లా పరిది చివరి ప్రాంతం వరకు నేషనల్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ముఖ్యంగా హుస్నాబాద్ టౌన్ లో వాటర్ పైప్ లైన్, సెంట్రల్ లైటింగ్ పనులు పుర్తి చేసి జంక్షన్ డెవలప్ మెంట్ పనులు మొదలు పెట్టాలని తెలిపారు. మున్సిపల్ శాఖ అధికారులు కాంట్రాక్టర్ లకు ప్రోత్సాహం అందించాలని తెలిపారు. అలాగే పందిల్ల దగ్గర బ్రిడ్జి పనులు నిర్మాణంలో వేగం పెంచాలని బ్రిడ్జి నిర్మాణం పూర్తనా పనులలో స్ట్రెంచ్ వర్క్ ఒక వారం లో పూర్తి చెయ్యాలి. పందిల్లా-కుచన్ పల్లి వద్ద టోల్ గేట్ నిర్మాణానికి రెవెన్యూ అధికారుల సహకారంలో భూసేకరణ పనులు పూర్తి చెయ్యాలని, గ్రావెల్ ఫిల్లింగ్ కొరకు ఇతరాత్ర శాఖల నుండి అన్ని అనుమతులు తీసుకోవాలని తెలిపారు. రోడ్ వెంబడి దేవాలయాల వలన కొంత పనులు ఆగడం వలన వాటి గూర్చి స్థానిక ప్రజలతో సానుకూలంగా చర్చించి ప్రొసిజర్ ప్రకారం షిఫ్ట్ చెయ్యాలని తెలిపారు. అందరు అధికారుల సమన్వయము తో నేషనల్ హైవే పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు.
ఈ సమీక్షా లో హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, నేషనల్ హైవే ఏఈ లు అనురాగ్, శ్రీనివాస రావు, కాంట్రాక్టర్ నేమి చందు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థులకు మానసిక ఆనందం పెంపు

విద్యార్థులకు క్రీడా కిట్లు పంపిణి. హాస్టల్ వెల్ఫేర్ అధికారి డి.రమేష్.

తుగ్గలి:ఉదయం న్యూస్:





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని ప్రతి సంక్షేమ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థుల కోసం టవల్స్ మరియు శారీరక వ్యాయామం కోసం ఆటలు ఆడుకోవడానికి కావాల్సిన క్రీడా పరికరాలు టెన్నికాయిట్ రింగ్స్ 10, షటిల్ బ్యాడ్మింటన్ బ్యాట్స్ 4,చెస్ బోర్డ్స్ 5,క్యారమ్ బోర్డ్స్ 4,షార్టుపుట్, జావెలిన్ త్రో కర్ర,వాలీబాల్ 2,డిస్క్ త్రో వంటి క్రీడా పరికరాలను తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో స్థానికంగా ఉన్నటువంటి ప్రభుత్వ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు ప్రభుత్వ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి డి.రమేష్ ఆధ్వర్యంలో బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు ట్యూషన్ చెబుతున్న ట్యూటర్లు నాగేష్, సుధాకర్,వసతిగృహ సిబ్బంది మరియు తల్లిదండ్రులు విద్యార్థులకు క్రీడా సంబంధించిన క్రీడా కిట్లను ఆదివారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి డి.రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ లోని విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల మానసిక,శారీరక వికాస ఆనందాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు క్రీడా కిట్లను రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు పంపడం వాటిని విద్యార్థులకు మేము అందజేయడం సంతోషంగా ఉన్నదని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి వారి మానసిక,శారీరక వికాసానికి మంచి పునాది వేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మంత్రం.. అన్ని పార్టీలదీ అదే తంత్రం..?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కులగణనపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతలు కౌంటర్ ఇచ్చారు. అసలు కేటీఆర్ ఆ పార్టీకి సంబంధించిన నేతలు ముఖ్యంగా ఆయన కుటుంబమే సర్వేలో పాల్గొనకుండా, కులగణన శాస్త్రీయంగా జరగలేదని ఎలా చెబుతారని, రీ సర్వే చేయమని ఎందుకు అదుగుతున్నారని. ఇదంతా కుట్ర చేసే ప్రయత్నమని కాంగ్రెస్ నేతలు అన్నారు. కావాలనే రాజకీయం చేస్తున్నారే తప్ప కులగణనలో ఎటువంటి ఇబ్బందులు లేవని అన్నారు.
హైదరాబాద్: దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఎక్కడా కులగణనకు సంబంధించి సర్వే చేయలేదని, పూర్తి స్థాయిలో లక్ష మందికి పైగా సిబ్బందిని ఉపయోగించి తెలంగాణ రాష్ట్రంలో శాస్త్రీయంగా సర్వే చేశామంటూ కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. తదనుగుణంగా పథకాలు, రిజర్వేషన్లు ఉంటాయని.. అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. బీఆర్ఎస్ గత పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ ఎందుకు కులగణనకు సంబంధించి సర్వే చేయలేదని, ఇవాళ ఎందుకు విమర్శలు చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. కులగణనపై బీజేపీకి మాట్లాడే అర్హత లేదని అంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలల్లో ఇప్పటి వరకు కులగణనకు సంబంధించి సర్వే చేవారా.. బీసీలకు న్యాయం చేశారా.. మరి ఇవాళ బీసీల గురించి బీజేపీ ఎందుకు మాట్లాదుతోందని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. కాగా బీసీలతో సమావేశం నిర్వహించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ చాలా విషయాల గురించి చర్చించామని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన కులగణన సర్వే నివేదిక ఓ చిత్తు కాగితంతో సమానమని అన్నారు. బీసీ డిక్లరేషన్‌లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న కాంగ్రెస్. ఇప్పుడు పార్టీపరంగా బీసీలకు 42 శాతం ఇస్తామనడం తగదన్నారు. ఖచ్చితంగా ఆ రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనంటూ కేటీఆర్ అన్నారు. అలాగే శాస్త్రీయత లేదని, సర్వేకు సంబంధించి రీ సర్వే చేయాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతలు కౌంటర్ ఇచ్చారు. అసలు కేటీఆర్, ఆ పార్టీకి సంబంధించిన నేతలు ముఖ్యంగా ఆయన కుటుంబమే సర్వేలో పాల్గొనకుండా.. కులగణన శాస్త్రీయంగా జరగలేదని ఎలా చెబుతారని, రీ సర్వే చేయమని ఎందుకు అదుగుతున్నారని.. ఇదంతా కుట్ర చేసే ప్రయత్నమని కాంగ్రెస్ నేతలు అన్నారు. కావాలనే రాజకీయం చేస్తున్నారే తప్ప, కులగణనలో ఎటువంటి ఇబ్బందులు లేవని అన్నారు. 42 శాతం అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇచ్చినమాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని హరీష్ రావు డిమాండ్ చేశారు. మరోవైపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ది ఒకే విధానంగా కనిపిస్తోందని.. గతం నుంచి ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని. ఆ రెండు పార్టీలు కలిసే వెళు తున్నాయని.. బీసీల్లో ముస్లింలను చేర్చే ప్రయత్నం చేసి. ఇక్కడ బీసీలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని
వారు ఆరోపించారు. దీనిపై తాము కూడా ఉద్యమిస్తామని చెబుతున్నారు.
దీనిపై భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. గతంలో కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ఎక్కడైతే ప్రకటించిందో ఆదే ప్రాంతంలో పెద్ద ఎత్తున సభ నిర్వహించేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ సభకు కేసీఆర్ కూడా హాజరవుతారని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. అలాగే కులగణణ సర్వే అంశం, ప్రజలకు అందున్న పథకాల గురించి తదనుగుణంగా చేయబోయే పథకాలు తదితర అంశాలపై సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. అలాగే బీజేపీ కూడా ఉద్యమిస్తామని చెబుతోంది పార్టీల పోటా పోటీ సభలతో రాష్ట్రంతో రాజకీయం వేడెక్కింది.

# ప్రభుత్వ భూముల కబ్జాలు ఉపేక్షించవద్దు

**కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి సబిత**

**బద్వేలు మున్సిపాలిటీ స్టేడియానికి ఐదు ఎకరాలు స్థలం గుర్తించాలి**

**అధికారులకు ఇంచార్జ్ మంత్రి సబిత ఆదేశాలు**

బద్వేలు ఉదయం ప్రతినిధి



ప్రభుత్వ భూముల కబ్జాలకు ఎవరైనా పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించ వద్దని కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి సబిత అధికారులను ఆదేశించారు ఎక్కడైనా అక్రమాలు ఉంటే వాటిని తొలగించి స్వాధీనం చేసుకోవాలని మంత్రి ఆదేశించారు ఆదివారం నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగే కార్యక్రమానికి మంత్రులు సబిత ఫరూక్ వెళుతూ కడప జిల్లా బద్వేల్ లో టిడిపి కార్యాలయానికి వచ్చారు వారికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ సమన్వయకర్త రితేష్ కుమార్ రెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు మంత్రులకు శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు ఈ సందర్భంగా బద్వేలు మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి బద్వేలు గోపవరం తాసిల్దార్లు. ఉదయ భాస్కర్ రాజు త్రిబువన్ రెడ్డి మంత్రులను కలిశారు ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి సబిత రెవెన్యూ పోలీస్ మున్సిపల్ అధికారులకు ప్రభుత్వ భూముల కబ్జాలపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు పాల్పడడం నేరమని ఇంచార్జ్ మంత్రి తెలిపారు ఈ విషయంలో ఎవరిని ఉపేక్షించవద్దని ఆమె అధికారులను ఆదేశించారు ప్రభుత్వ భూములు స్థలాలు ఆక్రమణలపై సీరియస్ గా దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు అక్రమాలు అరికట్టడంతో పాటు ఆక్రమణదారులపై చర్యలు తెచ్చుకోవాలని మంత్రి చెప్పారు అంతేకాకుండా బద్వేలు మున్సిపాలిటీలో స్టేడియం ఏర్పాటుకు ఐదు ఎకరాల స్థలం సేకరించాలని మంత్రి ఆదేశించారు మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు అలాగే గత బ్రహ్మంగారి మఠం జలాశయం నుంచి బద్వేల్ మున్సిపాలిటీకి సక్రమంగా తాగునీరు అందేలా చూడాలని ఆమె ఆదేశించారు వేసవి కాలంలో బద్వేల్ మున్సిపాలిటీ ప్రజలకు తగులు సమస్య రాకుండా చూడాలని ఇంచార్జ్ మంత్రి ఆదేశించారు మంత్రులను కలిసిన వారిలో బద్వేలు నియోజకవర్గ కూటమి నాయకులు బొజ్జ రోశన్న రైస్ మిల్ ప్రసాద్ ఎల్ ఎస్ పి డ్యాం చైర్మన్ ఈగ రమణారెడ్డి సుబ్బారెడ్డి బద్వేల్ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి సుబ్బారెడ్డి జీవి రమణారెడ్డి కౌన్సిలర్ సునీత మిత్తి కాయల రమణ బిగ్ బాస్ లక్ష్మీదేవి కృష్ణారెడ్డి జహంగీర్ భాష నరసింహనాయుడు ఏవో సుధాకర్ రెడ్డి సీనియర్ న్యాయవాది ప్రసాద్ తదితరులు ఉన్నారు

# బద్వేల్‌లో రాష్ట్ర మంత్రులు సబిత ఫరూక్

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ లో రాష్ట్ర మంత్రులు సబితా ఫరూక్ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్నారు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగే ఒక్క కార్యక్రమానికి వెళుతూ మార్గమధ్యంలో బద్వేల్ లో మంత్రులు కాసేపు ఉన్నారు వారిని కూటమి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రితేష్ రెడ్డితో వారు స్థానిక తెలుగుదేశం పార్టీ రాజకీయాల గురించి సమస్యల గురించి మాట్లాడడం జరిగింది మంత్రులు పార్టీ కార్యాలయానికి వస్తున్న విషయం తెలిసి కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు పార్టీ కార్యాలయంలో నాయకులు అధికారుల తో కలిసి మంత్రులు అల్పాహారం తీసుకున్నారు కూటమి నాయకుడు బిజెపి అభ్యర్థి బొజ్జ రోశన్న బద్వేల్ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు వెంగళరెడ్డి పార్టీ నాయకులు బిగ్ బాస్ నాగభూషణం పలువురు నాయకులు మంత్రుల ను కలిసిన వారిలో ఉన్నారు మంత్రులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు ఇదే సందర్భంగా మంత్రులకు బద్వేలు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి మున్సిపాలిటీలో చేపట్టే అభివృద్ధి పనుల గురించి వివరించి వినతి పత్రం ఇచ్చారు అలాగే బద్వేలు తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు బద్వేలు పట్టణ గ్రామీణ పోలీస్ సిఐలు ఎస్సైలు మంత్రులను కలిశారు

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు:

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (%ఖ% )నుండి (%ట% ) మరియు 22 (2) (%ఖ) ఒ ( ఎ), ఒ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %చీశీ ×శ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం. 12-02-2025 ఉదయం 6:00 నుండి 27-02-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించ కూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ గారు సూచించారు.

సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు 12-02-2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 27-02-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది.

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 %ఎఎ (ూ), 45ఎఎ (ూ), 65ఎఎ (ూ%), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ %ఒ% కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ గారు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 బి.ఎన్.ఎస్, సెక్షన్ 70(%ూ), 70(దీ) 70 జ%, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డాక్టర్ బి. అనురాధకమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట తెలిపారు.

# మహిళా హెూమ్ మినిష్టర్.. మహిళా ఎస్పీ మహిళా.. మంత్రి

మహిళాకు మాత్రం అవమానం.?

సత్యసాయి జిల్లా, మడకశిర ఉదయం న్యూస్



అసభ్యకరంగా మాట్లాడిన సీఐ సీఐ పై మహిళా ఫిర్యాదు బంధువుల గొడపై పిఎస్ కు వెళ్లిన తనతో మడకశిర సీఐ రాగిరి రామయ్య అసభ్యకరంగా మాట్లాడారని, ఆయన పై చర్యలు తీసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీకి ఓ మహిళా ఫిర్యాదు చేశారు.

రాత్రి సమయంలో తనను ఒంటరిగా ఛాంబర్ లోకి పిలిచి అవమానకరంగా మాట్లాడారని గాయత్రి అనే మహిళ తెలిపారు. ఒంటరిగా ఎలా ఉంటున్నావని, నేను సపోర్ట్ చేస్తానంటూ అసభ్యకరంగా మాట్లాడారని మహిళ చెప్పారు. తనకు తెలిసిన వ్యక్తికి ఫోన్ చేసి పిలవగా వారు స్టేషన్ కు వచ్చి సీఐ ని నిలదీశారన్నారు. ఇలా మహిళల పై అసభ్యంగా మాట్లాడిన వారి పై చర్యలు చేపట్టాల్సిందిగా, స్టేషన్ లో సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా సరైన విచారణ జరిపి మహిళకు న్యాయం చేయాలని ఆ మహిలా కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# ఓట్ల కోసం వస్తే హామీల గురించి అడగండి:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఓట్ల కోసం వస్తే హామీల గురించి అడగండి బండి సంజయ్ తెలంగాణ ఓట్ల గురించి ఎవరైనా వస్తే ఇచ్చిన హామీలు ఎమయ్యాయని నిలదీయండి అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నల్లగొండ జిల్లాలో జరిగిన బీజేపీ సమావేశానికి హాజరైన ఆయన ఈ అంశంపై ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన నల్లగొండ జిల్లాలో జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాలకు హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు.

# మానవత్వం చాటుకున్న ఏపీ హెూం మంత్రి అనిత!!

పల్నాడు జిల్లా, ఉదయం న్యూస్



నరసరావుపేట బైపాస్ రోడ్డు వద్ద ఏపీ హెూంమంత్రి అనిత మానవ త్వం చాటుకున్నారు. ఆమె వెళ్తున్న దారిలో సోమవా రం బైక్ ప్రమాదం జరిగింది ఆమె కాన్వాయ్ దిగివచ్చి ప్రథమ చికిత్స చేశారు.

వివరాల్లోకి వెళితే పల్నాడు జిల్లా నరసరావుపేట రోడ్డులోని జంక్షన్ వద్ద సోమవారం ఉదయం బైక్ ప్రమాదం చోటు చేసుకుంది, ఈ ప్రమాదంలో యువతికి తీవ్ర గాయాలయ్యాయి, అదే మార్గంలో శ్రీశైలం పర్యటనకు వెళుతున్న మంత్రి అనిత ఈ ప్రమాదాన్ని గమనించి తన కాన్వాయ్‌ను ఆపి బాధితుల దగ్గరికి వెళ్లారు. గాయపడిన యువతికి స్వయంగా నీళ్లు పోసి గాయాలను తుడిచారు. మరో వాహనాన్ని ఏర్పాటు చేసి వెంటనే ఆస్పత్రికి తరలించారు. హెూంమంత్రి అనిత స్పందించిన తీరుపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.

# రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ ప్రారంభం

**విశిష్ట గుర్తింపు సంఖ్య ద్వారానే రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తింపు.**

**ఏడిఏ మోహన్ విజయ్ కుమార్**

తుగ్గలి:ఉదయం న్యూస్



రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్ కుమార్ తెలియజేశారు. సోమవారం రోజున మండల పరిధిలోని రాతన గ్రామం నందు రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియను వ్యవసాయ శాఖ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొనిరావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలియజేశారు. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమని వ్యవసాయ అధికారులు తెలియజేశారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు,సబ్సిడీలు,ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి,వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు,పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ,పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ,రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీ పై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యంపై రాయితీ,పంట రుణాలు పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే వీలుకలుగుతుందని, సత్వర పరిహారం పొందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ,వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి,రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు,మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు,ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది. రైతులకు సంబంధించిన ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్, భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్,వ్యవసాయ విస్తరణాధికారులు మల్లేష్,మల్లీశ్వరి, ఎంపీఈఓ లు మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల పొందిన లబ్ధిదారుల జాబితాపై పునర్విచారణ

రెవెన్యూ ఉద్యోగులతో విచారణ కమిటీ ఈ నెల 15 కల్లా ప్రభుత్వానికి నివేదిక

బద్వేలు ఉదయం ప్రతినిధి



వైసిపి హయాంలో నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలు, హౌసింగ్ నిర్మాణాలకు అనుమతులు పొందిన లబ్ధిదారుల్లో అర్హులు, అనర్హులు విషయంలో లెక్కలు తేల్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. పునర్విచారణ కోసం ఈ నెల 10 నుంచి రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల జాబితాలో అనర్హులుంటే వారిని గుర్తించాల్సి ఉంటుంది. సమాచారాన్ని నమోదు చేసేందుకు రెవెన్యూశాఖ ప్రత్యేక మొబైల్ యాప్ ను సిద్ధం చేసింది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. పునర్విచారణ ప్రక్రియను ఆయా మండలాల్లో స్థానిక తహశీల్దార్ నేతృత్వంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయరు, విఆర్వో సభ్యులుగా ఉంటారు. క్షేత్రస్థాయిలో విచారణ చేసి ఈ నెల 15వ తేదీలోగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని 26 జిల్లాల కలెక్టర్లను సిసిఎల్ఏ జయలక్ష్మి ఆదేశించారు.

# BCలు రాజకీయంగా యుద్ధం చెయ్యాలి

BC సంఘం జిల్లా అధ్యక్షులు G కురుమూర్తి రాష్ట్ర ప్రభుత్వం BC కుల గణన సర్వే చేస్తాము అని చెప్పి ఇంటింటి సర్వే చేసింది, సర్వే పేరుతో BC లను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసింది.

తరువాత ఇంటింటి సర్వే చేసి తప్పుడు లెక్కలను బయటికి తీసుకొచ్చి BC లను రాజకీయంగా అనగాతొకే ప్రయత్నం చేస్తోంది. తప్పుడు సర్వే చేసిన ప్రభుత్వం అది కప్పిపుచ్చుకోవడానికి బీసీల జనాభా లెక్క లు మేమే చేసిన మని బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉపాధి రంగాలలో అవకాశలు కల్పిస్తామని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు, ఒకవైపు BC ల జనాభా తప్పుల తడాకాగా చేసి, నామమాత్రంగా చేసి BC లను తప్పు దొవా పట్టించే కుట్రలు జరుగుతు న్నాయాని BC సంఘం నేతలన్నారు.

ఆధార్ కార్డులో తీసుకున్న వాళ్ల సంఖ్య 3.80 కోట్లు జనాభా ఉంది, కుల గణనలో 3.70 కోట్లు జనాభా ఉందని సర్వే లెక్కలు చెబుతున్నా యి రెండిటిలో ఏది కరెక్టు అనేది ఎవరికి అర్థం కావడం లేదు

10 సంవత్సరాల క్రితం 52 శాతం బీసీలు ఇప్పుడేమో 46% ఎలా తగ్గిపోతారు. 2011 సంవత్సరంలో చేసిన కుల సర్వే ప్రకారం చూస్తే పెరిగిన జనాభా కేవలం 20 లక్షలు మాత్రమే,

దాదాపు కుల గణన చేసి 14సంవత్సరాలు గడుస్తున్న అప్పటి లెక్క ప్రకారం 3కోట్ల 50లక్షల జనాభా ఉంది 14సంవత్సరాల నుంచి పెరిగిన జనాభా 20 లక్షలు అది కుడా అగ్రకులాల జనాభా నే,దాదాపు అప్పటి నుంచి ఇప్పటి వరకు 50నుంచి 70లక్షలు పెరుగుతుంది అని అంచనా వేయడం జరిగింది. దాదాపు 14సంవత్సరాలలో 20లక్షల జనాభా మాత్రమే పెరగడం మిస్మయానికి గురి చేసింది. అది కాకుండా గత నెల లో ప్రకటించిన ఓటర్ల జాబితా లో 3కోట్ల 35లక్షల 27వేల 928మంది ఓటర్లు ఉన్నారు.

అదేవిధంగా

ఓటు హక్కు లేని పిల్లలు కేవలం 35 లక్షల మంది మాత్రమే ఉండాలి కానీ అంగన్వాడిలా స్కూళ్లలో కాలేజీలలో మొత్తం కలుపుకొని దాదాపు 20 లక్షల జనాభా ఉందని విద్యాశాఖ చెబుతుంది, ఇంకా స్కూల్ వేళ్ళని చిన్నారులు, ఇంకా ఓటర్ లిస్టులో నమోదు కాని వాళ్లను కలిపితే దాదాపు కోటి దాకా జనాభా పెరిగే అవకాశం ఉంది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో కీలక పరిణామాలు:

**తిరుమల, ఉదయం న్యూస్**



లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో నలుగురిని అరెస్ట్ చేసిన సీబీఐ దర్యాప్తు బృందం.
భోలే బాబా డైరీకి రూర్కీ, ఉత్తరాఖండ్ నాడు డైరెక్టర్లుగా పని చేసిన విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డైరీ పూనంబాక సీఈవో అపూర్వ వినయ్ కాంత్ చావ్డా, ఏఆర్ డైరీ దుండిగల్, ఎండి రాజు రాజశేఖరన్ లు అరెస్ట్
క్రైమ్ నెంబర్ 470/24లో అరెస్ట్ చేసి తిరుపతి కోర్టులో హాజరు పరిచిన అధికారులు
ఏఆర్ డైరీ పేరుతో నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకున్న వైష్ణవి డైరీ ప్రతినిధులు.
ఏఆర్ డైరీ పేరు ముందు పెట్టి తప్పుడు డాక్యుమెంట్లు, సీళ్లు ఉపయోగించి టెండర్ కథ నడిపిన వైష్ణవి డైరీరూర్కీలోని భోలే బాబా దగ్గర నుంచి నెయ్యి తెప్పించినట్లు వైష్ణవి డైరీ దొంగ రికార్డులు
భోలే బాబా డైరీకి ఇంత మొత్తంలో నెయ్యి సరఫరా సామర్థం లేదని విచారణలో తేల్చిన అధికారులు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవంపై అవగాహన కార్యక్రమం

**మద్దికేర:ఉదయం న్యూస్:**




జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ రాగిణి ల ఆధ్వర్యంలో మండలంలోని పలు అంగన్వాడి కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో మరియు ప్రైవేట్ స్కూలు కళాశాలలో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలను విద్యార్థిని విద్యార్థులకు సోమవారం రోజున వేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ నులిపురుగుల నిర్మూలనపై ఆరోగ్య విద్య అవగాహన కలిగించారు.నులిపురుగుల సంక్రమణ వల్ల రక్తహీనత,పోషకాహార లోపం,ఆకలి మందగించడం,నీరసం,ఆందోళన, కడుపు నొప్పి,వికారం,వాంతులు, విరోచనాలు,బరువు తగ్గడం వంటివి జరుగుతాయని దీని నివారణకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలు వేసుకోవాలని వారు తెలియజేశారు.దీనివల్ల రక్త హీనతను నివారించవచ్చని తెలిపారు. అదనంగా వారానికి ఒకసారి గోళ్లను కత్తిరించుకోవాలని,శుభ్రమైన నీటిని తాగాలని,బయట తిరిగేటప్పుడు బూట్లు,చెప్పులు ధరించాలని,బహిరంగ మలవిసర్జన నివారించాలని, మలవిసర్జన తర్వాత భోజనాంతరం చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, చేతుల పరిశుభ్రతపై అవగాహన కలిగించారు,ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ,సూర్య నారాయణ,హెల్త్ సెక్రటరీలు లక్ష్మి సువర్ణ హెల్త్ ప్రొవైడర్ అంజలి,జడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ హాజారయ్య బాబు,కేజీబీవీ పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేల అనర్హత కేసు మరోసారి సుప్రీం కీలక వ్యాఖ్యలు!!

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీం కోర్టులో సోమవారం జరిగిన విచారణ వాయిదా పడింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్ల వెంకటరావు సహా ఇతర ఫిరాయింపు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లతో కలిపి కేసు విచారణ జరిగింది. జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. రీజనబుల్ టైమ్ అంటే ఏంటి? అని మరోసారి సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. పది నెలలు అనేది రీజనబుల్ టైం కాదు అని ధర్మాసనం పేర్కొంది. కేసు విచారణను 18వ తేదీకి వాయిదా వేసింది సుప్రీం కోర్టు.
బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది.

## తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోండి

### తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ ఎంపీడీవో కు సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం

**ఉదయం న్యూస్: దేవనకొండ ఫిబ్రవరి 10**



మండలంలోని అనేక గ్రామాలలో రానున్న వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్పందన కార్యక్రమంలో సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో సూర్యనారాయణకు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలో చాలా గ్రామాలలో మంచినీటి కొరతతో ఇప్పటికే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బండగట్టు వాటర్ స్కీం ద్వారా సరఫరా అయ్యే నీళ్లు పైపులైన్ ల లీకేజీల వలన అనేక గ్రామాలకు మంచినీళ్లు సరఫరా కావడం లేదన్నారు. మండలంలో రాబోయే వేసవికాలం లో పెళ్లిళ్లు, ఉరుసులు, దేవరలు తిరుణాల లు, ఉన్నందువలన ప్రజలు మంచినీళ్లు కోసం ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున ఆర్డబ్ల్యూఎస్ అధికారుల చొరవతో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొన్ని గ్రామాలలో ఇప్పటివరకు తాగునీళ్ల కోసం పైపులైను కూడా ఏర్పాటు చేసిన దాఖలాలు కనిపించడం లేదని ఆవేదన చెందారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కృష్ణ, మండల నాయకులు సుల్తాన్, భాస్కర్, నరసింహ, రఫీ, అంజనేయ, మాదన్న తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా ఘనపురం మండలం సూరయిపల్లిలో సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కార్యక్రమంలో సోలిపురం రవీందర్ రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, వెంకట్రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, క్యామా రాజు, ఆగారం, ప్రకాష్, లక్ష్మారెడ్డి, రవి నాయక్, దామోదర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాములు నాయక్, గ్రామస్తులు ప్రతాప్ గౌడ్, భాస్కర్ గౌడ్, ఫకీరయ్య గౌడ్, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు,

## ఆరు గ్యారంటీలు సహా, గ్రామాలలో మౌళిక వసతుల కల్పన పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : అబ్కారి, పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే మేఘా రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు, గ్యారెంటీల అమలుతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర అబ్కారి, పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి రూ. 18.71 కోట్ల నిధులతో బీటీ, సీసీ రోడ్లు, డ్రెయినేజీలు సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం అని తెలిపారు. గ్రామాలలో మౌళిక వసతుల కల్పన పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం,రోడ్డు రవాణా సౌకర్యాలను మెరుగుపర్చడం ద్వారా జీవన ప్రమాణాలు సుస్థిరమవుతాయన్నారు. ఎమ్మెల్యే మేఘరెడ్డి వీరాయ పల్లి గ్రామంలో మాట్లాడుతూ వచ్చే డిసెంబర్ చివరికల్లా ఒక్క పెండింగ్ పనులు లేకుండా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇళ్లులేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానని హామీనిచ్చారు ముందుగా, పెద్దమందడి మండల పరిధిలో ని చిలకటోని పల్లి గ్రామంలో రూ.9.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ పనులకు శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి శంఖుస్థాపన చేశారు. అనంతరం వెల్టూర్ గ్రామ పంచాయతీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రెయిన్ పనులకు శంఖుస్థాపన చేశారు. గట్ల ఖానాపూర్ లో రూ. 3.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అల్వాల్ మంగంపల్లి బి.టి రోడ్డు, రూ.10 లక్షల వ్యయంతో డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. రూ. 4.50 కోట్ల అంచనా వ్యయంతో అమ్మ పల్లి నుండి పెద్దమందడి వయా సోలార్ ప్లాంట్ వరకు వేయనున్న బి.టి. రోడ్డు పనులకు, గ్రామంలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్ పనులకు ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక శాసన సభ్యులతో కలసి శంఖుస్థాపన చేశారు. మదిగట్ల గ్రామ పంచాయతీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు కు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మేఘరెడ్డి శంఖుస్థాపన చేశారు. అనంతరం, మొజర్ల గ్రామ పంచాయతీలో మంత్రి జూపల్లి, తూడి మేఘా రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. మొజర్ల గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన కామన్ సెంటర్ ను ప్రారంభోత్సవం చేశారు. అల్వాల గ్రామపంచాయతీలో అల్వాల నుండి పెద్దమందడికి రూ. 4.75 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బి.టి రోడ్డు, గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైన్ పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఆ తర్వాత చిన్న మందడి గ్రామ పంచాయతీలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సి.సి. రోడ్డు, రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైన్ పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. వీరాయ పల్లి గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైన్, సి.సి రోడ్డు పనులకు ఆర్డీఓ, గ్రామ రాజకీయ ప్రతినిధులతో కలిసి శంఖుస్థాపన చేశారు. పామిరెడ్డీ పల్లి గ్రామ పంచాయతీలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు శంఖుస్థాపన ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు. పామిరెడ్డి పల్లి, జంగమయపల్లి - బలిజపల్లి గ్రామాల్లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్లు, డ్రెయినేజీ పనులకు భూమి పూజ చేశారు. జంగమాయ పల్లి నుండి మమ్మయపల్లి వరకు రూ. 1.50 కోట్ల వ్యయంతో నిర్మ మచనున్న బి.టి రోడ్డు పనులకు శాసన సభ్యులు శంఖుస్థాపన చేశారు.దొడగుంట పల్లి గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు శంఖుస్థాపన ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు. అంకాయ పల్లి తండా నుంచి దొడగుంట పల్లి వరకు రూ.1.20 కోట్ల తో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అంకయపల్లి తండా లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అదేవిధంగా పెద్దమందడిలో రూ. 5 లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
జగత్ పల్లి గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు శంఖుస్థాపన ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు. మణిగిళ్ల గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు శంఖుస్థాపన ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు.

## ఆప్కాస్ రద్దు ఆలోచన విరమించుకోవాలి నిరసన

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో ఆప్కాస్ రద్దు చేస్తానన్న నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని, జీవో నెంబర్ రెండు సవరించి అందరికీ మినిమం టైమ్ స్కేలు వర్తింపజేయాలని కోరుతూ ఈరోజు శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ ఎడి బిల్డింగ్ ముందర ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం రిజిస్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు జి చిన్న బాబు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయ చంద్ర మాట్లాడుతూ ఆప్కాస్ రద్దు చేయడం వల్ల ఒక లక్షా 20 వేల మంది నష్టం జరుగుతుందని తెలియజేశారు. ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నియామకాలు జరిపితే, పారిదర్శకత లోపించి, నిజమైన మెరిట్ ఉన్న అభ్యర్థులకు అన్యాయం జరుగుతుంది, రాజకీయ ప్రమేయం మరియు ఇతర అనైతిక ప్రభావం పెరుగుతుంది. రూల్ ఆఫ్ రిజర్వేషన్ సరిగ్గా అమలు కాదు. అందువల్ల, ప్రభుత్వమే నేరుగా నియామక ప్రక్రియ నిర్వహించి, (ఆంధ్రప్రదేశ్ కార్పొరేట్ అవుట్ సోర్సింగ్ సంస్థ) ద్వారా ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేస్తున్నాం. గతంలో ప్రైవేట్ ఏజెన్సీలకు ఔట్సోర్సింగ్ నియమకాలపైన పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడిన చరిత్ర ఉంది. పెద్ద ఎత్తున నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేసే దళారులు తయారయ్యారు. నియామకాలలో పారదర్శకత, సామాజిక న్యాయాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాన్నిది ప్రభుత్వం తప్పుకోవడం, ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం ప్రభుత్వ బాధ్యత రాహిత్యానికి పరాకాష్ట. ఇప్పుడున్న సాంకేతిక విజ్ఞానంతో, సాఫ్ట్వేర్ తో పారదర్శకంగా నియమకాలు జరపడం, త్వరగా నియామకాలు పూర్తి చేయడం చాలా సులువు, అయినా ప్రభుత్వం ఈ పని చేయడానికి సిద్ధపడకపోవడం పలు ఆరోపణలకు కారణం అవుతుంది. ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ లేక ముందు వివిధ డిపార్ట్మెంట్లో వివిధ కేటగిరిలను రకరకాల ఏజెన్సీలకు ముక్కలు, ముక్కలుగా విడదీసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేసింది. ఇప్పుడు మళ్లీ ఏజెన్సీ వ్యవస్థ ప్రవేశపెట్టడం అంటే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేయడం అవుతుంది. గతంలో ఉన్న ఏజెన్సీలు పీఎఫ్ చెల్లించకుండా, ఈఎస్ఐ కట్టకుండా ఔట్సోర్సింగ్ ఉద్యోగి నుంచి డబ్బులు కలెక్ట్ చేసి వాళ్ళు సొంత అకౌంట్లో డబ్బులు వేసుకొని ఉద్యోగులు డబ్బులు దోచుకుని తిన్నారు. పలు అక్రమాలకు పాల్పడిన చర్యలు లేవు. జీతాలు కూడా సక్రమంగా ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టేవారు. మహిళా ఉద్యోగుల పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని దీర్ఘకాలికంగా కాంట్రాక్ట్ మరియు అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పోరాటం చేస్తే గత ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఉద్యోగులందరిని ఒక గొడుగు కిందికి తీసుకొని వచ్చింది. ప్రభుత్వ నిర్వహణలో నడుస్తున్న ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ను మళ్లీ ఏజెన్సీలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయడం అంటే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేయడం అవుతుందని తిరుపతి జిల్లా జేఏసీ గా భావిస్తున్నాము. నిన్న రాష్ట్ర ప్రభుత్వం చేసిన క్యాబినెట్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రిక్రూట్మెంట్ నేరుగా డిపార్ట్మెంట్ కాంట్రాక్ట్ పద్ధతుల ద్వారా నింపి, నేరుగా జీతాలు ఇవ్వాలి. ఇప్పటివరకు పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ కాంట్రాక్టు పద్ధతిలో ఒక మార్చి ఆయా డిపార్ట్మెంట్లు నేరుగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఆప్కాస్ యూనియన్ నాయకులు మునిరాజా గంగయ్య సుభహాన్ నందు బాబు నాయుడు సాయిగోపి, గురు కుమార్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఉపాధి పనులను కల్పించి,వలసలను అరికట్టాలి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




రాష్ట్రవ్యాప్తంగా గల నిరుపేదలకు ఉపాధి పనులను కల్పించి వలసలను అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు తెలియజేశారు.సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక ఉపాధి హామీ కార్యాలయం నందు ఉపాధి హామీ పథకం ఏపీవో హేమ సుందర్ వారు మెమొరాండంను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005లో తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం క్రమంగా పేదలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని,పనికి తగ్గ వేతనం అందడం లేదని,సమయానికి కూలీలకు వేతనాలు అందడం లేదని వారు తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం నిర్వీర్యం కాకుండా పేదలకు ఆర్థికంగా అండగా నిలవాలని ఫిబ్రవరి 13వ తేదీన జరిగే సదస్సును జయప్రదం చేయాలని వారు తెలియజేశారు.అదేవిధంగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ జాబ్ కార్డులు ఇవ్వాలని,రోజు వేతనం 600 ఇవ్వాలని, పని ప్రదేశంలో మెడికల్ కిట్లు టెంట్లు సరఫరా చేయాలని,పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి ఐదు లక్షలు ఇవ్వాలని,ఫీల్డ్ అసిస్టెంట్ లపై రాజకీయ వేదింపులు ఆగాలని,అవినీతి చేసిన వారిని తొలగించాలని, శ్రమ శక్తి సంఘాల మేటిలకు ఐదు రూపాయల పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వారు ఏపీఓకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు,హమాలీ సంఘం నాయకులు,గ్రామ రైతులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకంగా అరకు అభివృద్ధికి సహకరించండి.

### కందుల దుర్గేష్. నాదెండ్ల మనోహర్ తో కలిసినా టిడిపి అరకు ఇన్చార్జి, సియ్యారి దొన్నుదొర.

**(అరకు లోయ ఉదయం న్యూస్)**



అరకులోయ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందేలా సహకారం అందించాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్ను దొర. ఏలూరులో మంత్రులను ఆయన సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అరకు ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం, ఆవశ్యకతను వివరించారు. ఏయే ప్రాజెక్టులు చేపడుతున్నారన్న వివరాలను మంత్రులను అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంత యువత ఉపాధి లేక వలసలు పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అవి నివారణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి ఎనలేనిదని దానికి స్థానికులుగా తామంతా మద్దతు తెలియజేస్తామన్నారు. స్థానికులకే ఉపాధి - ప్రాజెక్టులు అవకాశాలు కల్పించండి.
గిరిజన ప్రాంతంలో ప్రభుత్వం చేపట్టబోయే టూరిజం ప్రాజెక్టులో ఆదివాసీలకే ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన మంత్రులను కోరారు. స్థానికులు అనేకమంది ప్రాజెక్టులు చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని ముందు గిరిజనులకు ప్రాధాన్యమిచ్చి ఎవరూ రానిపక్షంలో మాత్రమే మరొకరికి ప్రాధాన్యం ఇవ్వాలి తప్ప తొలి ప్రాధాన్యమే గిరిజన ఇతరులకు ఇవ్వద్దని ఆయన కోరారు. ప్రాజెక్టులు ఏర్పాటయ్యాక ఉపాధి విషయంలో కూడా దానికి సంబంధించిన సామర్థ్య పరీక్షలను నిర్వహించి తగిన వారిని తీసుకోవాలన్నారు. ఒకవేళ ప్రభుత్వం స్థాపించబోయే పరిశ్రమల్లో స్థానిక యువతకు సామర్థ్యాలు లేకపోతే సామర్థ్యాలను ప్రభుత్వమే పెంపొందించేలా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి మంత్రులు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వంతో చర్చించి ఖచ్చితంగా స్థానికులకే ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారనీ వారు సోమవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


## ముస్లిం మైనార్టీల సమస్యలను పరిష్కరించండి...

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 10, (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ఉన్న ముస్లిం మైనార్టీ సోదరులు మండల కేంద్రంలో సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా బాయికాటి హుస్సేన్ పీరా, ఉపాధ్యక్షుడిగా హుస్సేన్ వలి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన వారు అందరూ కలిసి టీడీపీ మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, సీఐ రమేష్ బాబు, తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని వారిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముస్లిం మైనార్టీ సోదరులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ముస్లిం మైనార్టీ సోదరులు మరియు బాయికాటి బ్రదర్స్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రిపరేషన్ లో భాగంగా

**జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి సమక్షంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఈ డిస్టిక్ మేనేజర్ ఆనంద్ గ్రామపంచాయతీ మొదటి విడత మరియు రెండో విడత ఎన్నికల పోలింగ్ అధికారులు మరియు అధర్ పోలింగ్ అధికారులను మండలాల వారీగా మొదటి విడత ర్యాండమైజేషన్ నిర్వహించి మొదటి విడత 14 మండలాలకు 2750 మంది పోలింగ్ అధికారులు, 3342 మంది అధర్ పోలింగ్ అధికారులను, రెండవ విడత 12 మండలాలకు 2659 మంది పోలింగ్ అధికారులు, 3115 మంది అధర్ పోలింగ్ అధికారులు మొత్తం 11867 మంది అధికారులను కేటాయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో పాల్గొనే అధికారులు మరియు సిబ్బందికి ఎన్నికల విధులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎన్నికల మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, జిల్లా పంచాయితీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైన విశ్వశాంతి స్కూల్ విద్యార్థులు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఈనెల ఫిబ్రవరి 9వ తేదీన విజయవాడలో జరిగినటువంటి అబాకస్ )( మ్యాథమెటిక్స్ ) రాష్ట్రస్థాయి కంప్యూటర్స్ పోటీలలో మన ఆళ్లగడ్డ విశ్వశాంతి స్కూల్ నుండి పోటీలలో పాల్గొన్న ,కుందన ( రెండవ ర్యాంకు జూనియర్ లెవెల్ లో ) జి. శంకర్ మొదటి ర్యాంక్ ( జూనియర్ లెవెల్లో ) సాధించి దేశ రాజధాని ఢిల్లీలో జరిగేటువంటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ శ్రీ ,,శ్రీనాథ్ రెడ్డి హెడ్ మిస్సెస్ , శ్రీ, వరలక్ష్మి గారు విద్యార్థులకు అభినందన తెలుపుతూ శిక్షణ ఇచ్చినటువంటి ఉపాధ్యాయ ఉపాధ్యాయనీలను అభినందించారు. శ్రీ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాలలో జనవరి నెలలో నంద్యాలలో జరిగిన బాలోత్సవం లో కూడా బహుమతులు సాధించారని, అన్ని రకాల కల్చర్ యాక్టివిటీస్ ఎడ్యుకేషన్ కు సంబంధించినటువంటి పోటీలకు క్రీడలకు, ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు.

# ఇళ్ల స్థలాల పొందిన లబ్ధిదారుల జాబితాపై పునర్విచారణ

**ఉదయం న్యూస్**




రెవెన్యూ ఉద్యోగులతో విచారణ కమిటీ ఈ నెల 15 కల్లా ప్రభుత్వానికి నివేదికవైసిపి హయాంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలు, హౌసింగ్ నిర్మాణాలకు అనుమతులు పొందిన లబ్ధిదారుల్లో అర్హులు, అనర్హులు విషయంలో లెక్కలు తేల్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. పునర్విచారణ కోసం ఈ నెల 10 నుంచి రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల జాబితాలో అనర్హులుంటే వారిని గుర్తించాల్సి ఉంటుంది. సమాచారాన్ని నమోదు చేసేందుకు

రెవెన్యూశాఖ ప్రత్యేక మొబైల్ యాప్ ను సిద్ధం చేసింది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. పునర్విచారణ ప్రక్రియను ఆయా మండలాల్లో స్థానిక తహశీల్దార్ నేతృత్వంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయరు, విఆర్వో%ా

## మోడీకి కలిసి వస్తున్న విఫల ప్రతిపక్షం !

బాధ్యతలేని ప్రతిపక్షాల కారణంగా మోడీ ప్రభుత్వానికి చెక్ పెట్టే అవకాశం లేకుండా పోతోంది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తన బాధ్యతను సరిగా నిర్వహించలేక పోతోంది. దేశం ఏమైపోతున్నా పట్టించుకోవడం లేదు. బడ్జెట్ సమావేశాల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా సమస్యలపై చర్చిస్తారని ఆశిస్తున్న దేశ ప్రజల అడియాశలు కాక తప్పడం లేదు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించారు. రాష్ట్రపతిపై తల్లీకుమారులు సోనియా, రాహుల్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారి అహంకారానికి ఇది పరాకాష్ట అని చెప్పాలి. ఇకపోతే

అనవసర సమస్యలపై మాట్లాడుతున్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు, దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చకు సిద్దంగా ఉండడం లేదు. ఒకప్పుడు బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలను చూస్తే అధికార పక్షం వణికి పోయేది. ఏ సమస్యను ఎక్కడ లేవదీస్తారో అన్న భయం ఉండేది. ప్రతిపాదనల్లో కోతలు విధించేవారు. సవరణలకు పట్టుబట్టేవారు. అదనపు కేటాయింపులు జరిగేలా చూసేవారు. కమ్యూనిస్టుల ప్రధానంగా ఈ పాత్ర పోషించేవారు. కానీ కమ్యూనిస్టులు లేకపోవడం, ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారానికి బాగా అలవాటై పోవడం వల్ల ప్రతిపక్ష బాధ్యతలను సరిగా నిర్వహించడం లేదు. పెళ్లిళ్ల సీజన్లో బంగారం వెండి ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు

సామాన్యుడికి అందనంతగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో సమావేశాల్లో ఒక్కో సమస్యపై చర్చించినా సమయం సరిపోదు. కానీ కాంగ్రెస్, ఇతర విపక్ష సభ్యులు అనవసర సమస్యలను నెత్తికి ఎత్తుకుని సభా సమయాన్ని వృధా చేసుకుంటున్నాయి. అభివృద్ధి పేరుతో బిజెపి నేతృత్వంలోని ఎన్డిఎ ప్రభుత్వం ఊదర గొడుతూ కాలక్షేపం చేస్తోంది. పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ది అన్నది ఎండమావిగానే గుర్తించాలి. కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశానని ప్రధాని మోడీ పదేపదే చెబుతున్నారు. అయితే పెరుగుతున్న ధరలతో సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే.. ఎండమావిని చూపి నీళ్లు తాగమనే మాటలు చెబుతున్నారన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని పదేపదే చెబుతున్నారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ సడలింపులపై ఒక్కరూ మాట్లాడడం లేదు. తానో గొప్ప విజనరీ అని చెబుతున్న చంద్రబాబు కూడా దీనిపై ఎక్కడా చర్చించడం లేదు. ఎన్డిఎ భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేవలం పొగడ్తలకే పరిమితమయ్యారు. ఏ అంశాన్ని కదిలించడం లేదు, కదిలిస్తే తన రాష్ట్రానికి ఎక్కడ నిధులు రావో అన్న భయం ఆయనలో ఉంది. నితీశ్ కుమార్ తదితరులు కూడా ప్రేక్షకులుగా మారారు. ప్రధాన ప్రతిపక్షమే నాయకత్వ లోపంతో ఉంది. రాహుల్‌కు దేశంపైనా, సమస్యలపైనా

అవగాహన లేకుండా పోవడం కూడా ఇందుకు కారణమని చెప్పుకోవాలి. నిజానికి జిఎస్టీపై తక్షణం ఈ సమావేశల్లో చర్చించాలి. దానివల్ల కలుగుతున్న దుష్పరిణామాలను చర్చించాలి.

పన్నుల వల్ల ప్రజలు ఎంతగా దెబ్బతింటున్నారో చర్చించాలి. కాంగ్రెస్, ఇతర విపక్షాలు ఈ ఒక్క అంశంపై ఎన్నిరోజులైనా చర్చించేందుకు నిలబడగలగాలి. కానీ ఆ పని చేయడం లేదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్లకు చేరడం చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలపై పన్నుల కొరడా అని గుర్తించడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితు ల్లో ఉన్నారు. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి.

# దేశమంతా మోడీ వెంటే జనమంతా బిజెపితోనే

**ఢిల్లీలో బిజెపి పార్టీ విజయం పై హర్షం వ్యక్తం చేసిన మండల బిజెపి నాయకులు**



**ఉదయం న్యూస్ చాగలమర్రి**

ఢిల్లీ ప్రజలు కాషాయపు జండా ఎగర వేశారని, చీపురుని చీకొట్టి హస్తాన్ని హస్తిన నుంచి పూర్తిగా పక్కన పెట్టి ఢిల్లీ ప్రజలు తమ భవిష్యత్తు కోసం కమలాన్ని వికసింప చేశారని చాగలమర్రి మండల బిజెపి అధ్యక్షులు పొన్నంపల్లి చంద్రమౌళి హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 27 సంవత్సరాల తర్వాత కాషాయపు జెండా ఎగరవేయడం బిజెపి పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని ఢిల్లీ అయినా గల్లి అయినా మనమంతా కూడా ప్రధానమంత్రి మోడీగారి తోనే అని చాటి చెప్పిన ఫలితాలు ఢిల్లీ ఎన్నికల ఫలితాలు అని అన్నారు. ఈ ఫలితాలను ఇచ్చిన ఢిల్లీ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మోడీ గారి నాయకత్వంలో భారత్ బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న తీరు వికసిత్ భారత్, 2047 లక్ష్యంగా

పెట్టుకుని ఈ దేశాన్ని విశ్వ గురువుగా చేయాలని పనిచేస్తున్న మోడీ గారి నాయకత్వం పట్ల ప్రజలు రోజు రోజుకి ఆదరిస్తున్నారని పొన్నంపల్లి చంద్రమౌళి అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అభివృద్ధిని చూసి ఢిల్లీ ప్రజలు బిజెపి పార్టీకి పట్టం కట్టి గెలిపించారని వెల్లడించారు.

## తెలుగు రాష్ట్రాల్లో మరింత పెరగనున్న ఉష్ణోగ్రతలు

**ఉదయం న్యూస్**



తెలుగు రాష్ట్రాల్లో మరింత పెరగనున్న ఉష్ణోగ్రతలుతెలుగు రాష్ట్రాల్లో అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. ఏపీలో ఇవాళ, రేపు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. పలు ప్రాంతాల్లో సాధారణం కంటే 2-4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపింది. అటు రాబోయే రెండ్రోజులు 2-3 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని వాతావరణ కేంద్రం తెలిపింది. జిల్లా అత్యధికంగా 37.6 డిగ్రీలు నమోదైనట్లు పేర్కొంది.

## టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన భూమా జగత్

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివెళ్ల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గౌస్ మొహిద్దీన్ కుమారుడు అస్లాం భాష గత కొద్దిరోజులు కిందట నంద్యాలలో బైక్ ఆక్సిడెంట్ లో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ గౌస్ మొహిద్దీన్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

# గౌరీ దేవి శక్తి స్వరూపము అయితే...

**ఉదయం న్యూస్**



శివుడు చైతన్యం... శక్తి ఉంటే చైతన్యం ఉంటుంది, ప్రాణం ఉంటే శక్తి అంటే శివం, లేకుంటే శవం... అందుకే శక్తి స్వరూపిణి దేవి కృప కోసం, ఆమె ప్రసాదంగాఅనుగ్రహించే భిక్ష కోసం, ఆమె వద్దకు భిక్షాం దేహి అంటూఅర్థించాడు శివుడు,అన్నపూర్ణా దేవి ఇచ్చే భిక్ష వలన శివునికి శక్తి వస్తుంది, దానితో చైతన్యం, దానితో భక్తి జ్ఞాన వైరాగ్యం కలుగుతాయి... ఆహారం భిక్ష గా గ్రహించడం వల్ల పొందే ప్రాణ శక్తి తో మానవుడు అద్భుతాలు సృష్టిస్తూ దైవానికి చేరువ అవుతున్నాడు ఇదంతా భిక్ష మహిమాఇచ్చేవాడు,శివార్పణం అని భావిస్తూ భిక్షను ఇస్తే, గ్రహించే వాడు పరాత్పరుని ప్రసాదంగా స్వీకరిస్తూ ఉంటే, ఆ పరమాత్మ ఆ ఇరువురికీ తన కృప ను అందజేస్తూ ఉంటాడు, అనగా దాత గ్రహీత ఇద్దరూ శివ స్వరూపాలే. ఓం శివోహం... సర్వం శివమయం.



# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**4గురు వ్యక్తులు అరెస్టు రూ.45,250/- నగదు 4 సెల్ ఫోన్లు స్వాధీనం**

**మాచర్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 10**

పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం 3.40 నిమిషాల ప్రాంతంలో మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి కంభంపాడు గ్రామ శివారు పొలాలలో పేకాట ఆడుతున్న వారిని మాచర్ల రూరల్ ఎస్ఐ రవి కుమార్ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించిపేకాట ఆడుచున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 45,250/- నగదు, మరియు 4 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు.మాచర్ల రూరల్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎస్పీ ఆదేశాల మేరకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవికుమార్ హెచ్చరించారు.

## భోజనం పూర్తయ్యాక చివరిలో చిన్న బెల్లం ముక్కను నెయ్యిలో ముంచి తినండి, ఈ సమస్యలు రాకుండా ఉంటాయి.

**ఉదయం న్యూస్**



భోజనం తిన్నాక చాలామందికి స్వీట్ తినాలనిపిస్తూ ఉంటుంది. అది హానికరమైనది. కానీ చిన్న బెల్లం ముక్క నెయ్యిలో ముంచుకుని తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. నెయ్యిలో ముంచి బెల్లం తినడం వల్ల లాభాలు.. భోజనం తిన్న తరువాత, భోజనం చివరిలో చిన్న స్వీట్ ముక్క తినాలన్న కోరిక ఎక్కువ మందిలో పుడుతుంది. అన్నం తిన్నాక స్వీట్ తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా స్వీటు పంచదారతో చేసింది అయితే మరీ ప్రమాదం. కాబట్టి చిన్న బెల్లం ముక్కను నెయ్యిలో ముంచి తినేందుకు ప్రయత్నించండి. ఇది ఆరోగ్యాన్ని అందిస్తుంది. కొన్ని రకాల సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది.బెల్లం, నెయ్యి... రెండూ కూడా మన భారతీయ వంటకాలలో ముఖ్యమైనవి. వాటిని సాంప్రదాయ ఔషధాలుగా కూడా వినియో%ా

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 249 అర్జీలు

**తిరుపతి ,ఉదయం న్యూస్ ఫిబ్రవరి 10.**

ప్జా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తిరుపతి, ఫిబ్రవరి 10: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు.

# శ్రీ బసవేశ్వర స్వామి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భూమా జగత్

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

శిరివెళ్ల గ్రామంలో శ్రీ బసవేశ్వర స్వామి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సిరివెళ్ల గ్రామ టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. భూమా జగత్ రెడ్డి తో ఆలయ అర్చకులు స్పటిక లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ దంపతులు మరియు భూమా జగత్ ఆధ్వర్యంలో భక్తాదులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.



## అంతర్వేది నరసింహ స్వామివారి దివ్య కళ్యాణం..

నవ నారసింహ క్షేత్రాల్లో ఒకటి అయిన కోనసీమ జిల్లా అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవాలను ఘనంగా సాగుతున్నాయి. ఏటా మాఘమాసం శుద్ధ సప్తమి (రథసప్తమి) నుంచి తొమ్మిది రోజులపాటు ఈ క్షేత్రంలో దివ్య తిరుకళ్యాణ మహోత్సవాలు కనుల వైకుంఠంగా సాగుతాయి. మాఘమాసం సూర్యభగవానుడికి అత్యంత ప్రీతికరమైంది. ప్రత్యక్షదైమైన సూర్యుడు సాక్షాత్తూ నారాయణ స్వరూపం. కలియుగంలో కనిపించే దేవుడు సూర్యభగవానుడు. అందుకే రథసప్తమి తిథి నుంచి అంతర్వేదిలో తిరుకళ్యాణోత్సవాలు ప్రారంభమై... మాఘ పౌర్ణమి రోజు చక్రస్నానంతో ముగుస్తాయి. దశమి నాడు రాత్రి మృగశిరా నక్షత్రయుక్త వృశ్చిక లగ్నంలో కళ్యాణం జరుగుతుంది. మర్నాడు భీష్మ ఏకాదశి నాడు నూతన వధూవరులుగా మూర్తీభవించే శ్రీస్వామి, అమ్మవార్లను రథంపై ఊరేగిస్తారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు.

## వైఎస్ జగన్‌కు విజసాయిరెడ్డి కౌంటర్!..

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీ నుంచి ముఖ్యమైన నేతలు ఒక్కొక్కరిగా బయటకు వెళుతున్నారు. నాలుగు ఎంపీలు కూడా తమ పదవులకు రాజీనామా చేశారు.. పార్టీని వీడారు. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీలో కీలక నేతగా ఉన్న విజయసాయిరెడ్డి కూడా తన ఎంపీ పదవికి, వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో విజయసాయిరెడ్డి రాజీనామా అంశంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయ ఉండాలని.. ప్రలోభాలకు లొంగకూడదన్నారు. ఈ క్రమంలో విజయసాయిరెడ్డి పేరును కూడా ప్రస్తావించారు. ఈక్రమంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు.

'వ్యక్తిగత జీవితంలో కూడా విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని కాబట్టే, ఎవరికి ఎలాంటి ప్రలోభాలకి లొంగలేదు. భయం అనేది నాలో ఏ అణువు అణువు లోను లేదు కాబట్టే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని మరి రాజకీయాలనే వదులుకున్నా'అంటూ విజయసాయిరెడ్డి చేసిన ట్వీట్ ఆసక్తికరంగా



మారింది. వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలకు విజయ సాయి పేరు ప్రస్తావించకుండా కౌంటరిచ్చారనే చర్చ జరుగుతోంది. అలాగే విజయసాయిరెడ్డి తన ఎంపీ పదవికి రాజీనామా చేసిన రోజు కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. తాను వ్యక్తిగత కారణాలతోనే ఎంపీ పదవికి, వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అదే విషయాన్ని ఇప్పుడు ట్వీట్ చేశారు.

వైఎస్సార్‌సీపీకి చెందిన నలుగురు ఎంపీలు పార్టీని వీడటంపై వైఎస్ జగన్ స్పందించారు. రాజకీయాల్లో క్రెడిబిలిటీ ఉండాలని.. ఫలానా వాళ్లు 'మా నాయకులు' అని కాలర్ ఎగరేసుకునేలా ఉండాలన్నారు. బయటకు వెళ్లే ప్రతీ రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని.. భయపడో, ప్రలోభాలకు లొంగోలేకుంటే రాజీపడి అటు పోతే విశ్వసనీయత సంగతి ఏంటి అని ప్రశ్నించారు. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయని.. ఐదేళ్లు కష్టపడితే మళ్లీ 'మనకు' టైం వస్తుందన్నారు. విశ్వసనీయత ముఖ్యం.. అది ఎవరికైనా వర్తిస్తుందన్నారు. తమ రాజ్యసభ సభ్యుల్లో సాయిరెడ్డితో కలిపితే పోయింది నలుగురని.. రాజకీయాల్లో ఉన్నప్పుడు విశ్వసనీయతకు అర్థం తెలిసి ఉండాలన్నారు. 'మనంతట మనమే ప్రలోభాలకు లొంగో, భయపడో రాజీపడి అటువైపు పోతే మన వ్యక్తిత్వం, విలువ, విశ్వసనీయత ఏంటి? సాయిరెడ్డికైనా, పోయిన ముగ్గురు ఎంపీలకైనా ఇంకా ఒకరో ఇద్దరో పోతే వాళ్లకైనా అంతే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇవాళ ఉందీ అంటే వారివల్ల కాదు. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతోనే ఉంది' అన్నారు.

జమిలి ఎన్నికలు వస్తున్నాయంటున్నారని.. అవి ఎంత త్వరగా వస్తే చంద్రబాబును అంత త్వరగా పంపించేయాలని ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు జగన్. ఆంధ్రప్రదేశ్‌లో ప్రశ్నించే స్వరాలు పెరిగాయని.. ప్రజలను వీళ్లను తరిమికొట్టే రోజులు వచ్చే అవకాశం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము అసెంబ్లీని బహిష్కరించడం లేదని.. కోర్టు సమన్లకు స్పీకర్ స్పదించడం లేదన్నారు. స్పీకర్ స్పందిస్తే.. తమకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాల్సి వస్తుందనే ఇలా చేస్తున్నారన్నారు. ఒకవేళ ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ముఖ్యమంత్రి సమానంగా అసెంబ్లీలో తనకు సమయం ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

# విజయవాడ దుర్గమ్మకు కాసుల వర్షం..

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల్ని లెక్కించారు. ఆలయంలోని మల్లికార్జున మండపం ఆరో అంతస్తులో లెక్కించగా.. నగదు రూపంలో రూ.2,28,81,128 ఆదాయం వచ్చింది. అలాగే బంగారం 328 గ్రాములు, వెండి 3 కిలోల 480 గ్రాములు, విదేశీ కరెన్సీ కూడా ఉన్నాయి. ఆన్‌లైన్ ద్వారా కూడా ఆదాయం వచ్చింది. ఆలయంలో హుండీల లెక్కింపును ఆలయ ఈవో కె.రామచంద్రమోహన్, డిప్యూటీ ఈవో రత్నరాజు పర్యవేక్షించారు.

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మకు భారీగా హుండీ ఆదాయం సమకూరింది. ఈ మేరకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఆలయలోని మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తులో హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల్ని లెక్కించారు. రూ.2,28,81,128 ఆదాయం వచ్చిందని.. అలాగే 328 గ్రాముల బంగారం, 3.480 కిలోల వెండి వస్తువుల్ని భక్తులు మొక్కుల రూపంలో చెల్లించుకున్నారని ఆలోయ ఈవో రామచంద్రమోహన్ తెలిపారు. విదేశీ కరెన్సీ విషయానికి వస్తే.. ఒమన్ బైసాలు 2000, అమెరికన్ డాలర్లు 158, యూఏఈ ధీర్హమ్స్ 130 కెనడా డాలర్లు 115, ఇంగ్లాండ్ పౌండ్లు 65, సింగపూర్ డాలర్లు 55, కువైట్ దీనార్లు 30, సౌదీ రియాల్స్ 5 భక్తులు కానుకల రూపంలో హుండీల్లో సమర్పించారు. ఇక ఆన్‌లైన్లో రూ.78,333 ఆదాయం వచ్చింది. దుర్గమ్మ ఆలయంలో కానుకల లెక్కింపును దేవాదాయ శాఖ కమిషనర్, ఈవో రామచంద్రమోహన్ పర్యవేక్షించారు. ఈ ఏడాది జనవరి 21 నుంచి ఈనెల 5వరకు 16 రోజులకు ఈ ఆదాయం సమకూరింది.

మరోవైపు విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి ఈవోని నియమించాలంటూ దేవాదాయశాఖ కమిషనర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. దుర్గమ్మ ఆలయానికి పూర్తిస్థాయి అధికారి



లేకపోవడంతో పరిపాలనపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. కమిషనర్ తన నివేదికలో పేర్కొన్నారు. ఈ ఫైల్ ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరగా.. సమర్ధవంతమైన అధికారిని దుర్గగుడి ఈవోగా నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు సమాచారం.

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ వీఐపీ దర్శనాలు చేయించి ఉద్యోగుల సొంత అకౌంట్‌లలో డబ్బుల్ని జమ చేసిన విషయంలో ఐదుగురు ఉద్యోగులపై ఈవో రామచంద్రమోహన్ చర్యలు తీసుకున్నారు. ఇటీవల తనిఖీల్లో ఈ వీఐపీ దర్శనాల వ్యవహారం బయటకు వచ్చింది.. వీరిలో ఒకరిని ఈవో పట్టుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతర్గత విచారణ జరిపిన తర్వాత ఇద్దరు శాశ్వత ఉద్యోగులను సస్పెండ్ చేయగా.. మరో ముగ్గురు ప్రైవేటు ఉద్యోగులను విధుల నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనపై మరింతగా దర్యాప్తు జరిపి ఇంకొంతమందిని తొలగించే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు సమాచారం. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఈవో రామచంద్ర మోహన్.



## ఏపీ అసెంబ్లీ సమావేశాల తేదీ ఫిక్స్.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు ఎప్పటి నుంచి నిర్వహించాలనే దానిపై ప్రభుత్వం ఓ క్లారిటీకి వచ్చింది. ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 28 లేదా మార్చి మూడో తేదీన ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. అయితే సమావేశాలను ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. 24వ తేదీ ఉదయం ఏపీ శాసనసభ, శాసనమండలిని ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుంది. ఫిబ్రవరి 28వ తేదీ లేదా మార్చి 3వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెను ఆ రెండు రోజుల్లో, ఏదో ఒక రోజు ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీ ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. మొత్తం 15 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నట్లు తెలిసింది.

అయితే ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఎన్ని రోజులు జరపాలనే దానిపై మొదటి రోజున నిర్వహించే బీఏసీ సమావేశం తర్వాత ఓ క్లారిటీ రానుంది. అయితే సమావేశాలకు పూర్తిస్థాయిలో సన్నద్ధమై రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి మంత్రులకు ఆదేశాలు వెళ్లినట్లు తెలిసింది. మరోవైపు ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తి స్తాయి బడ్జె ప్రవేశపెట్టనుంది.

మరోవైపు ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ.. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఇటీవల చేసిన వ్యాఖ్యలు ప్రాధానం సంతరించుకున్నాయి. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహా.. ఏ ఎమ్మెల్యే అయినా సరే.. సెలవు కోసం అనుమతి తీసుకోకుండా 60 రోజులు సభకు రాకపోతే అనర్హత వేటు వేయవచ్చంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. ఎమ్మెల్యే ఎవరైనా సరే సరైన కారణంతో సెలవు కోసం దరఖాస్తు చేసుకోవాలని.. అలా దరఖాస్తు చేయకుండా 60 రోజులు శాసనసభకు రాకుంటే చట్టప్రకారం ఆ ఎమ్మెల్యేపై వేటు వేయవచ్చని రఘురామ అన్నారు. ఒకవేళ వైఎస్ జగన్ అలా రాకుంటే.. పులివెందులకు ఉపఎన్నిక వస్తుందంటూ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వస్తారా, రారా అనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఆయన రాకండా మిగతా వైసీపీ సభ్యులు అసెంబ్లీకి వస్తారా అనే దానిపైనా క్లారిటీ లేదు. ఒకవేళ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి హాజరు కాకపోయినా.. అసెంబ్లీ రిజిస్టర్‌లో సంతకం పెట్టి వెళ్లొచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అలా చేసినా అసెంబ్లీకి హాజరు అయినట్టేనని చెప్తున్నారు. మరి ఏపీ అసెంబ్లీ సమావేశాలపై వైసీపీ స్టాండ్ ఏంటీ.. వైఎస్ జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది చూడాలి మరి.

## టీటీడీని రద్దు చేయాలంటూ పిటిషన్..



టీటీడీని రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తిరుపతి తిరుపతి దేవస్థానం బోర్డును రద్దు చేయాలంటూ రామచంద్రయాదవ్ సుప్రీంకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ఇవాళ విచారించింది. ఈ విషయమై హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించిన సుప్రీంకోర్టు.. పిటిషన్‌లోని అంశాలపై ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేయలేమని తెలిపింది. అలాగే పిటిషన్ విచారించడానికి నిరాకరిస్తూ.. టీటీడీని రద్దు చేయాలనే పిటిషన్ కొట్టివేసింది.

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డును రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. టీటీడీ బోర్డును రద్దు చేయాలంటూ రామచంద్ర యాదవ్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. టీటీడీ బోర్డు, తిరుపతి తొక్కిసలాట ఘటనపై సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. తిరుపతి తొక్కిసలాట ఘటనపై విచారణ సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరగాలని, బాధితులకు పరిహారం పెంచాలంటూ రామచంద్రయాదవ్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే టీటీడీ బోర్డును రద్దుచేయాలన్న ఆయన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రామచంద్ర యాదవ్ పిటిషన్ మీద విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. పిటిషన్‌లోని అంశాలపై ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేయడం లేదన్న సుప్రీంకోర్టు.. పిటిషన్ విచారించడానికి నిరాకరించింది.

మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం, టీటీడీ నిర్వహణ లోపం కారణంగానే తిరుపతి తొక్కిసలాట ఘటన జరిగిందని భారతీయ చైతన్య యువజన పార్టీ (బీసీవై) అధినేత రామచంద్ర యాదవ్ ఆరోపిస్తున్నారు. అలాగే చనిపోయిన వారి కుటుంబాలకు 50 వేల రూపాయలు చొప్పున పరిహారం కూడా ఇటీవల పంపిణీ చేశారు. గాయపడిన వారికి ఐదువేల రూపాయల చొప్పున అందించారు. ఘటనకు టీటీడీ బాధ్యత తీసుకోవాలని.. వెంటనే తన పదవులకు రాజీనామా చేయాలని రామచంద్రయాదవ్ అప్పట్లో డిమాండ్ చేశారు. ప్రస్తుత టీటీడీ బోర్డును రద్దు చేసి కొత్త బోర్డును ఏర్పాటు చేయాలని అప్పట్లో సీఎం నారా చంద్రబాబు నాయుడును రామచంద్రయాదవ్ కోరారు. జనవరి 8వ తేదీ జరిగిన తిరుపతి తొక్కిసలాట ఘటనలో ఆరుగురు చనిపోయారు. 40 మంది వరకూ గాయపడ్డారు. ఈ ఘటనలో బాధితుల కు ప్రభుత్వం, టీటీడీ పరిహారం అందించాయి. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు పరిహారం అందించింది. టీటీడీ సభ్యులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి పరిహారం డబ్బులు అందజేశారు. అలాగే వారి కుటుంబాల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇచ్చేందుకు టీటీడీ అంగీకరించింది. అలాగే తిరుపతి తొక్కిసలాట ఘటనపై ఏపీ ప్రభుత్వం జ్యుడిషియల్ విచారణ జరుపుతోంది. రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో తిరుపతి తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు జరుగుతోంది.

## దావోస్ వెళ్లిన నారా బ్రాహ్మణి..

ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు, అధికారుల టీమ్.. ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలు, అధినేతలు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. జనవరి 20 నుంచి నాలుగు రోజుల పాటు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. ఈ సదస్సుకు తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటూ మంత్రులు, అధికారుల టీమ్ దావోస్‌లో జరిగిన సదస్సుకు హాజరైంది. వీరితో పాటు కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు దావోస్ వెళ్లారు.

అయితే అజయ్ బోస్ అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం ద్వారా వివిధ రాష్ట్రాల నుంచి దావోస్ వెళ్లినవారి వివరాల కోసం దరఖాస్తు చేయగా.. స్విట్జర్లాండ్‌లోని భారత రాయబార కార్యాలయం వివరాలను వెల్లడించింది. ఈ జాబితాలో ఏపీ నుంచి వెళ్లిన టీమ్‌లో మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి పేరు కూడా కనిపించింది.

దావోస్ పర్యటనలో ఒక్క ఎంఓయూలు కూడా కుదుర్చుకోలేకపోయారని.. ఏపీకి పెట్టుబడులు తీసుకురాలేకపోయారని ప్రభుత్వాన్ని ప్రతిపక్ష వైఎస్సార్సీపీ ఇప్పటికే ఎద్దేవా చేస్తోంది. దావోస్ వెళ్లిన ఏపీ బృందం జాబితాలో బ్రాహ్మణి పేరు కూడా ఉందని ఆర్టీఐ ద్వారా వెల్లడి కావడంతో.. మరోసారి ప్రతిపక్ష సానుభూతిపరులు ప్రభుత్వంపై విమర్శలకు దిగుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి దావోస్ వెళ్లిన టీమ్‌లో మొత్తం పదిమంది ఉన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రి లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎంవో అడిషనల్ సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ముఖ్యమంత్రి పర్సనల్ సెక్రటరీ కపర్తి రవి, ముఖ్యమంత్రి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుసూదన్ రావు, మరో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ భద్రయ్య, చైతన్య వినాయక సాయి, ఎస్ చైతన్య కుమార్ రెడ్డిలు ఉన్నారు. ఇటు తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో సహా 18 మంది వెళ్లారు.

ఈ నాలుగు రోజుల పర్యటనలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వనరులతో పాటు నైపుణ్యం కలిగిన మానవ వనరులు, పౌర సేవల్లో టెక్నాలజీ వినియోగం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తదితర అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు టీమ్ కార్పొరేట్ దిగ్గజాలకు వివరించింది. ప్రపంచం దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన వివిధ రంగాలకు చెందిన వారితో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, అనుకూలతలను వివరించారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ ప్రకారం పెట్టుబడిదారులకు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాల గురించి వివరించి.. రాష్ట్రానికి వచ్చి ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆహ్వానం పలికారు. పలు కంపెనీలు అధినేత, ప్రతినిధులు రాష్ట్రానికి వస్తామని హామీ ఇచ్చారు.

దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలి రోజు పర్యటనలో భాగంగా స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృధుల్ కుమార్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు.. రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడు లకు ఉన్న అవకాశాలను వివరించారు. అలాగే స్విట్జర్లాండ్ కంపెనీల సీఈవోలతో వరుసగా సమావేశం అయ్యారు. జ్యూరిచ్‌లో యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులతోనూ చంద్రబాబు సమావేశమమై ముచ్చటించారు. అలాగే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మర్యాదపూర్వకంగా కలుసుకుని రాష్ట్రాలకు వస్తున్న పెట్టుబడులపై చర్చించారు.

దావోస్ పర్యటనలో రెండు రోజు కూడా పలు కంపెనీల అధినేతలు, ప్రతినిధులతో సమావేశం అయ్యారు. డెన్మార్క్‌కు చెందిన మార్స్క్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచింది.. డేటా సెంటర్లు, నెట్వర్క్ విడి భాగాల తయారీకి సిస్కోను చంద్రబాబు రాష్ట్రానికి ఆహ్వానించారు. అలాగే సౌత్ కొరియాలో ప్రముఖ కెమికల్ కంపెనీ ఎల్జీ కెమ్తోనూ కూడా చర్చించారు. కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ సమావేశం జరిగింది. దావోస్ పర్యటన మూడో రోజు కూడా



ముఖ్యమంత్రి టీమ్ బిజీ, బిజీగా గడిపింది. గూగుల్ క్లౌడ్ సీఈఓ కురియన్, మలేషియాకు చెందిన పెట్రోనాస్ సీఈవో, పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ ఛైర్మన్ స్టీఫెన్ కెహోతో సమావేశమై పెట్టుబడులపై చర్చించారు. మైక్రోసాఫ్ట్ మాజీ సీఈవో బిల్‌గేట్స్‌తో చంద్రబాబు సమావేశమయ్యారు.. ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని.. ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించాలని, సూచనలు చేయాలని కోరారు. మరికొందరితో కూడా ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. దావోస్ పర్యటన చివరిగా ఇండియన్ పెవిలియన్లో ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రాల మధ్య పోటీ ఉన్నా సరే.. టీమ్ ఇండియాగా కలిసి పనిచేస్తామన్నారు. దావోస్‌లో చర్చలు మంచి ఫలితాలను ఇస్తాయన్నారు.

## బాహుబలి బ్రిడ్జి రెడీ

విజయవాడ పశ్చిమ బైపాస్ అమరావతిని నేషనల్ హైవేలతో కనెక్ట్ చేస్తోంది. ఈ మేరకు కృష్ణానదిపై భారీ బాహుబలి బ్రిడ్జి నిర్మాణ పనులు ముగింపు దశకు వచ్చాయి. ఈ బ్రిడ్జి పూర్తైతే విజయవాడకు వెళ్లకుండా అమరావతికి చేరుకునే అతి దగ్గరి మార్గం త్వరలోనే అందుబాటులోకి వస్తుంది. అమరావతికి త్వరగా వెళ్లే అవకాశం ఉంటుంది. అంతేకాదు విజయవాడ పశ్చిమ బైపాస్ పనులు కూడా ముగింపు దశకు వచ్చాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతికి కనెక్టివిటీని పెంచే పనిలో ఉంది. అమరావతి నుంచి నేషనల్ హైవేలను అనుసంధానం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో అమరావతికి కనెక్టివిటీలో కీలకమైన విజయవాడ పశ్చిమ బైపాస్ పనులు ముగింపు దశకు వచ్చాయి. అమరావతిని నేషనల్ హైవేలతో కనెక్ట్ చేసే కృష్ణా నదిపై బాహుబలి బ్రిడ్జి (భారీ వంతెన) నిర్మాణం దాదాపుగా పూర్తయ్యింది.. ఈ బ్రిడ్జిపై నుంచి రాకపోకలకు అనుమతిస్తే విజయవాడలో కాలు పెట్టకుండానే అమరావతికి వెళ్లేందుకు చాలా దగ్గరి మార్గం త్వరలోనే అందుబాటులోకి వస్తుంది. ఈ బాహుబలి బ్రిడ్జి అమరావతికి కీలకంగా కాబోతోంది. కృష్ణా నదిపై నిర్మిస్తున్న ఈ అతిపెద్ద వంతెన చూస్తుంటే కొత్త అనుభూతిని అందిస్తోంది. ఎత్తైన కొండలు, పచ్చని పంట పొలాల మధ్య రాజధాని అమరావతి వైపు వెళుతుంటే.. మధ్యలో ఉన్న ఈ బాహుబలి బ్రిడ్జి కృష్ణమ్మకు ఒక ఆభరణంలా ఉంది.

విజయవాడ పశ్చిమ బైపాస్‌ను రూ.1,546 కోట్లతో గొల్లపూడి నుంచి కాజా టోల్‌గేట్ వరకు మరో 17.8 కిలోమీటర్ల మార్గాన్ని నిర్మిస్తోంది. ఈ మార్గంలోనే ఈ బాహుబలి బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది.. గొల్లపూడి ప్రారంభమై అమరావతిని హైవేలతో కనెక్ట్ చేస్తోంది. విజయవాడ పశ్చిమ బైపాస్‌లో ప్యాకేజీ -4గా నిర్ణయించి నిర్మాణం చేస్తున్నారు. 2021 నిర్మాణ పనులు చేపట్టగా.. ఇప్పుడు ముగింపు దశకు వచ్చాయి. ఈ బ్రిడ్జిలో గొల్లపూడి సమీపం నుంచి వెంకటపాలెం వరకు 3.1 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయ్యింది. చిన్నఅవుటుపల్లి నుంచి వచ్చే బైపాస్‌తో బ్రిడ్జిని అనుసంధానం చేశారు. ఈ బాహుబలి బ్రిడ్జి ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలను కలుపుతోంది. కృష్ణానది వరదను తట్టుకుని నిలబడేలా 53 భారీ పిల్లర్లతో పక్కపక్కనే 2 వరుసల్లో నిర్మించారు.

చెన్నై - కోల్‌కతా నేషనల్ హైవే 16 వెళ్లే వాహనాలు విజయవాడకు వెళ్లకుండానే ఈ వంతెన పైనుంచి వెళ్లొచ్చు. ఈ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే.. అమరావతికి వచ్చే వీఐపీలు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రజలు, ఉద్యోగులు విజయవాడ మీదుగా వస్తూ గంటల తరబడి ట్రాఫిక్‌లో వేచి ఉండాల్సిన అవసరం ఉండదు. గొల్లపూడి నుంచి నిమిషాల వ్యవధిలోనే అమరావతిలోని సచివాలయానికి వెళ్లిపోవచ్చు. అలాగే గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర నుంచి వచ్చేవారు కూడా చిన్నఅవుటపల్లి దగ్గర బైపాస్ ఎక్కితే విజయవాడలోకి వెళ్లాల్సిన అవసరం లేకుండా తక్కువ సమయంలోనే అమరావతికి వెళ్లొచ్చు. ఏప్రిల్ నెలాఖరులోగా బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు.

